
79.77 శాతం పోలింగ్





స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టి



ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌కు సీల్ వేస్తున్న దృశ్యం

- అత్యల్పంగా పెందుర్తిలో 67.66 శాతం నమోదు
- గతం కంటే 1.23 శాతం తగ్గిన ఓటింగ్

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

జిల్లాలో గత ఎన్నికలు (2019) కంటే ఈసారి ఎన్నికల్లో స్వల్పంగా ఓటింగ్ శాతం తగ్గింది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి రాత్రి వరకు జరిగిన పోలింగ్‌లో జిల్లాలో 79.77 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 15,96,916 మంది ఓటర్లు ఉండగా, 12,73,920 మంది (79.77 శాతం) ఓటు వేశారు. వీరిలో పురుషులు 6,21,246, మహిళలు 6,52,654, ఇతరులు 20 మంది ఉన్నారు.

జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1,828 పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుంచి మొదలైన పోలింగ్ ప్రక్రియ మధ్యాహ్నం కాస్త నెమ్మదించినా సాయంత్రం 4 గంటల నుంచి వేగం పుంజుకుంది. సోమవారం రాత్రి 11 గంటలు దాటే వరకు సుమారు వందకు పైగా పోలింగ్ కేంద్రాల్లో ఓటేసేందుకు జనం క్యూకట్టారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల నుంచి కూడా గ్రామాలకు వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. అనకాపల్లి జిల్లా ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉండగా 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 81 శాతం ఓట్లు నమోదు కాగా, ఈసారి కాస్త తగ్గి 79.77 శాతం ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికల కంటే ... మిగతా 8వ పేజీలో

స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలు భద్రం

- కేంద్ర పోలీసుల బలగాలతో మూడంచెల భద్రత

అనకాపల్లి రూరల్, మే 14:

జిల్లాలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పలు చోట్ల పోలింగ్ ఆలస్యం కావడంతో మంగళవారం తెల్లవారుజాము వరకు ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్‌కు వస్తూనే ఉన్నాయి. వీటిన్నింటినీ జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలో ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణల ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల తరుపున పోటీ చేసిన అభ్యర్థులతో పాటు వారి ఏజెంట్ల సమక్షంలో ఈవీఎంలు భద్రపరిచే గదులకు తాళాలు వేసి సీల్ చేశారు. ఈవీఎంలకు కేంద్ర పోలీసు బలగాలతో మూడంచెల భద్రతతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. స్ట్రాంగ్‌రూమ్ ప్రవేశంలో ఒక బృందంతో కేంద్ర బలగాలు విధులు నిర్వహిస్తాయి. వీరిని దాటుకుని మరొక బృందం స్ట్రాంగ్‌రూంలోని మధ్యలో పహారా నిర్వహిస్తాయి. చివరిగా ఈవీఎంలు భద్రపరిచిన గోదాము ప్రధాన ద్వారం దగ్గర మరో బృందం విధులు నిర్వహిస్తుంది. జిల్లా వ్యాప్తంగా అనకాపల్లి పార్లమెంటుతో అనకాపల్లి, ఎలమంచిలి, పాయకరావుపేట, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, పెందుర్తి నియోజకవర్గంలోని పెందుర్తి మండలం మినహా మిగిలిన రెండు మండలాలైన పరవాడ, సబ్బవరం మండలాల్లో ... మిగతా 8వ పేజీలో

జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాల పరిధిలో ఓటింగ్ వివరాలు

నియోజకవర్గం	పురుషులు	పోలైన ఓట్లు	మహిళలు	పోలైన ఓట్లు	ఇతరులు	పోలైనవి	మొత్తం	పోలైన ఓట్లు	శాతం
చోడవరం	1,05,614	88,908	1,11,863	94,733	7	2	2,17,484	1,83,643	84.44
మాడుగుల	92,102	78,914	95,886	83,663	1	0	1,88,989	1,62,577	86.02
అనకాపల్లి	1,03,088	76,878	1,10,621	82,634	15	11	2,13,714	1,59,523	74.64
ఎలమంచిలి	1,00,407	86,315	1,05,978	90,492	9	0	2,06,394	1,76,807	85.66
పాయకరావుపేట	1,23,363	1,01,985	1,27,379	1,03,686	2	0	2,50,744	2,05,671	82.02
నర్సీపట్నం	1,02,747	86,792	1,09,295	90,805	4	3	2,12,046	1,77,600	83.76
పెందుర్తి	1,52,592	1,01,454	1,54,948	1,06,641	5	4	3,07,545	2,08,099	67.66
మొత్తం	7,79,913	6,21,246	8,16,970	6,52,654	43	20	15,96,916	12,73,920	79.77

ధన ప్రవాహం



ఈసారి ఎన్నికల్లో గ్రామాల్లో విచ్చలవిడిగా నగదు పంపిణీ

- ఓటుకు రూ.1500 నుంచి రూ.5 వేలు వరకు ఇవ్వాల్సిన పరిస్థితి
- ఓటరు తీరు మారడంతో రాజకీయ నేతల్లో గుబులు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే పరిస్థితి ఉంటే కష్టమేనని స్థానిక నేతల నిట్టూర్పు

చోడవరం, మే 14:

ఈసారి ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఓటుకు నోటు ఇవ్వాల్సి వచ్చింది. ఓటుకు రూ.1000, అంతకు మించి ఇవ్వాలనే డిమాండ్ ఓటర్ల నుంచే వచ్చింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు కోట్లాది రూపాయలు పంపిణీ చేయాల్సి వచ్చింది. ఇలాగైతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా? అని స్థానిక రాజకీయ నాయకులు ఆందోళన చెందుతున్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే నియోజకవర్గాలకు సంబంధించి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఓటకు రూ.1500 నుంచి రూ.2 వేలు పంపిణీ చేయాల్సి వచ్చింది. కొన్ని చోట్ల కొందరికి ఓటుకు రూ.5 వేలు కూడా ఇవ్వవలసిన పరిస్థితులు నెలకొనడం గ్రామీణ ప్రాంత రాజకీయ నేతల్లో గుబులు రేపుతున్నది. వాస్తవానికి ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతంలో ఓటుకు రూ.500 ఇవ్వడం అనేది చాలా ఎక్కువగా భావిస్తూ వస్తున్నారు. చాలా చోట్ల రూ.200, అంతకు మించి రూ.300తో సరిపెట్టేవారు. గత 2019 ఎన్నికల్లో ఓటుకు రూ.500, అది కూడా పరిమిత స్థాయిలో పంపిణీ చేశారు. చాలా పంచాయతీల్లో కేవలం రూ.200తో సరిపెట్టారు. ఈసారి ఎన్నికలకు ముందునుంచే ఓటుకు రూ.1000, అంతకు మించి ఇవ్వాలనే డిమాండ్ ఓటర్ల నుంచే వచ్చింది. ఫలితంగా చోడవరంలాంటి ప్రాంతంలో కొందరు అభ్యర్థులు తమ ఆస్తులు కూడా తనఖా పెట్టవలసి వచ్చింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికలు ముగిసేలోగా ఒక్కో అభ్యర్థి సుమారుగా రూ.20 కోట్లకు పైగా డబ్బులు ఖర్చు చేయాల్సి రావడం నేతలను బెంబేలెత్తిస్తున్నది. ఇందులో కొంత పార్లమెంట్ అభ్యర్థులు, పార్టీ సమకూర్చినప్పటికీ స్థానిక అభ్యర్థులు కూడా కార్యకర్తలకు, ర్యాలీలు ప్రచార కార్యక్రమాలకు భారీగా డబ్బులు ఖర్చులు చేయాల్సి రావడం కూడా గ్రామీణ ప్రాంత రాజకీయ నేతలను ఆలోచనలో పడేసిందని అంటున్నారు.

డబ్బే ప్రధానం.. సేవకు లేదు గుర్తింపు

అసెంబ్లీ ఎన్నికలకు చేసిన ఖర్చులు, ఓటర్ల డిమాండ్లు, రోజువారీ వ్యయాన్ని దగ్గర నుంచి చూసిన స్థానిక రాజకీయ నాయకులు బెంబేలెత్తిపోతున్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సైతం ఓటర్లు ఇలాగే ఓటుకు రూ.2 వేలు నుంచి రూ.3 వేలు డిమాండ్ చేయడంతో పాటు మద్యం, బిర్యానీలు సరఫరా చేయాల్సి వస్తే తమ పరిస్థితి ఎలా ఉంటుందోనని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఖర్చులు ఇలాగే ఉంటే ఎన్నికల కోసం ఆస్తులు అమ్ముకోక తప్పదని అంటున్నారు. గతంలో గ్రామాల్లో సేవ చేసే నాయకులకు, లేదా గ్రామాల్లో పనులు చేసే, నిధులు తెచ్చే నాయకులకు గుర్తింపు ఉండేది. ప్రస్తుతం నిధులు తెచ్చి పనులు చేయించినా, సేవలందించినా ఎన్నికలకు వచ్చేసరికి డబ్బే ప్రధానం అన్నట్టుగా ఓటర్ల తీరు మారడం స్థానిక నేతల్లో గుబులు రేపుతోంది. ఇదే తీరు కొనసాగితే రానున్న రోజుల్లో డబ్బులున్న వారే పదవులు కొనుక్కొనే పరిస్థితి ఉంటుందని, సామాన్యులు రాజకీయాలు చేసే పరిస్థితి ఉండదని అభిప్రాయపడుతున్నారు.

విజయం ఎవరి పక్షమో?

ప్రధాన పార్టీల అభ్యర్థుల అంతర్మథనం



- పార్టీ ముఖ్య నేతలు, అనుచరులతో సమీక్షలు
- కొన్ని చోట్ల అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకుని ఓటర్లకు పంపిణీ చేయని స్థానిక నేతలు
- దీని ప్రభావం ఉంటుందని అభ్యర్థుల్లో ఆందోళన

చోడవరం, మే 14:

సార్వత్రిక ఎన్నికలు సోమవారం ముగియడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ గెలుపోటములను బేరీజు వేసుకుంటున్నారు. పార్టీ ముఖ్య నేతలు, అనుచరులతో సమీక్షలు జరుపుతున్నారు. బూత్‌ల వారీగా తమకు ఎంత వరకు ఓట్లు పడతాయనే దానిపై అంచనాలు వేస్తున్నారు. ఎక్కడ మెజారిటీ వస్తుంది?, ఎక్కడ తమకు నష్టం వాటిల్లిందనే అంచనాల్లో వారు నిమగ్నమయ్యారు.

కొందరు స్థానిక నేతల చేతివాటం

ఈసారి ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులకు స్థానికంగా వెన్నుపోటుదారులు తయారుకావడంతో పోలింగ్ సందర్భంగా నేతల అంచనాలు మారే అవకాశం ఉందని అంటున్నారు. ఓటర్లకు డబ్బుల పంపిణీలో దిగువ స్థాయి నేతలు ఎక్కడికక్కడ చేతివాటం ప్రదర్శించడంతో, ఇరు పార్టీలకు దెబ్బతగిలిందని అంటున్నారు. చాలా చోట్ల అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకున్న స్థానిక నేతలు కొందరికే డబ్బులు పంచి, మరికొందరికి పంచకపోవడంతో సోమవారం పోలింగ్ సందర్భంగా ఈ వ్యవహారం బయటకు వచ్చింది. కొందరు నేతలు అభ్యర్థులకు సన్నిహితంగానే ఉంటూ డబ్బులు తీసుకుని ఓటర్లకు పంచకుండా ... మిగతా 8వ పేజీలో

నేతల ఇళ్ల వద్ద కోలాహలం



టీడీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న అయ్యన్నపాత్రుడు

అయ్యన్నను కలిసిన నాలుగు మండలాల టీడీపీ నేతలు

- ఎమ్మెల్యే గణేశ్ ఇంటి వద్ద వైసీపీ నాయకుల హడావిడి
- మండల నేతలతో గెలుపు అంచనాలపై ఇరు పార్టీల నేతల చర్చ
- పోలింగ్ సరళిని బట్టి విజయావకాశాలపై ధీమా

నర్సీపట్నం, మే 14 : సార్వత్రిక ఎన్నికల హడావిడి ముగియడంతో మంగళవారం టీడీపీ, వైసీపీ నేతల ఇళ్ల వద్ద ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తల కోలాహలం కనిపించింది. టీడీపీ నర్సీపట్నం అభ్యర్థి, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు, టీడీపీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌ని నాలుగు మండలాలు, మునిసిపాలిటీ పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిశారు. నియోజవర్గంలో జరిగిన పోలింగ్ సరళిని బట్టి విజయావకాశాలపై ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 84.82 శాతం పోలింగ్ జరగడం, అధికంగా మహిళలు, యువత పోలింగ్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలో ఉండి ఓటు హక్కు వినియోగించుకోవడంతో కూటమికి సానుకూలంగా ఓట్లు పడ్డాయని భావిస్తున్నారు. ఈ దఫా అయ్యన్నపాత్రుడుకి భారీ మెజారిటీ ఖాయమని పలువురు టీడీపీ నేతలు అంటున్నారు. సోమవారం ఓటు వేసి పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చిన అయ్యన్నపాత్రుడు వార్ వన్ సైడ్ అని విజయావకాశాలపై ముందుగానే ప్రకటించడం ఇందుకు నిదర్శనమని అంటున్నారు. కాగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెదబొడ్డేపల్లిలో ... మిగతా 8వ పేజీలో



మద్యం దుకాణం వద్ద గుమిగూడిన మందుబాబులు

మద్యం దుకాణాల వద్ద రద్దీ

- ఎన్నికల తరువాత తెరుచుకోవడంతో ఉదయాన్నే వచ్చిన మందుబాబులు

అనకాపల్లి టౌన్, మే 14:

పట్టణంలోని మద్యం దుకాణాలు మంగళవారం మందుబాబులతో రద్దీగా కనిపించాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ అధికారులు శనివారం సాయంత్రమే మద్యం దుకాణాలను మూయించి వేసి సీల్ వేశారు. రెండు రోజులుగా చాలా మందికి మద్యం అందుబాటులో లేదు. నిత్యం మద్యం సేవించే వారు ఎన్నికలు పూర్తయిన సందర్భంగా దుకాణాలు ఎంత వేగంగా తెరుస్తారా? అని ఎదురు చూశారు. ఉదయం 11 గంటలకు ముందే దుకాణాల వద్దకు మందుబాబులు భారీగా చేరుకున్నారు. దుకాణాల్లో మద్యం అమ్మకాలు ప్రారంభం కావడంతో కొనుగోలు చేసి వెనుదిరిగారు. పట్టణంలోని మెయిన్‌రోడ్డు, సత్యనారాయణ థియేటర్, గూడ్స్‌షెడ్, నెహ్రూచౌక్, శారదానగర్, విజయరామరాజుపేట వద్ద గల మద్యం దుకాణాలు రద్దీగా మారాయి.

అంచనాల్లో అభ్యర్థులు

- పోలింగ్ ముగియడంతో సమీక్షలు
- నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు
- విశాఖ జిల్లాలో ఎవరి ధీమా వారిది

- 7లో

యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

గోకివాడ, కొత్తూరు, మామిడివాడ గ్రామాల్లో అక్రమార్కుల ఇష్టారాజ్యం

- పట్టించుకోని అధికారులు



గోకివాడ రెవెన్యూ పరిధిలోని పంట పొలంలో మట్టి తవ్వకాలు జరిపిన దృశ్యం

రాంబిల్లి, మే 14:

మండలంలోని కొత్తూరు, మామిడివాడ, గోకివాడ గ్రామాల పరిధిలో పంట పొలాలు, నదుల్లోని మట్టిని అక్రమార్కులు దర్జాగా తవ్వి తరలిస్తున్నారు. ఈ ప్రాంతాల పరిధిలో మట్టికి మంచి గిరాకీ ఉండడంతో రేయింబవళ్లు అక్రమంగా తవ్వేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఎక్స్‌కవేటర్ల సాయంతో మట్టిని తవ్వి ట్రాక్టర్లు ద్వారా తరలిస్తున్నారు. గ్రామాల్లోని ప్రైవేట్ లేఅవుట్లు, ఇళ్ల, షాపుల పునాదులు, లోతట్టు ప్రాంతాలను కంపేందుకు బేరాలు కుదుర్చుకొని ఇక్కడి మట్టిని తవ్వి తరలించేస్తున్నారు. గత కొద్ది రోజులుగా రాత్రి సమయాల్లో గోకివాడ రెవెన్యూ పరిధిలోని మేజర్ శారదా నదిని ఆనుకొని ఉన్న పంట పొలం నుంచి అక్రమార్కులు దర్జాగా మట్టిని తవ్వి పలు ప్రాంతాలకు తరలిస్తున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టర్ మట్టి రూ.1500 నుంచి రూ.2వేలు వరకు విక్రయిస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పందించి మట్టి అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.5

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. భీమిలి				
2. విశాఖ తూర్పు				
3. విశాఖ పశ్చిమ				
4. విశాఖ ఉత్తరం				
5. విశాఖ దక్షిణం				
6. గాజువాక				
7. పెందుర్తి				
8. అనకాపల్లి				
9. యలమంచిలి				
10. పాయకరావుపేట				
11. నర్సీపట్నం				
12. చోడవరం				
13. మాడుగుల				
14. పాడేరు				
15. అరకు				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : పోర్టు హాస్పిటల్ ఎదురుగా, ఎన్.హెచ్.16, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016.

క్రైం... crime news

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కొత్తూరు, మే 14 : పిసినికాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్టు అనకాపల్లి రూరల్ ఎస్‌ఐ తేజేశ్వరరావు తెలిపారు. విశాఖపట్నం మల్కాపురం ప్రాంతానికి చెందిన రేఖా రాజేష్ (38) సోమవారం ఓటు వేసేందుకు అనకాపల్లి వచ్చాడు. అక్కడి నుంచి కశింకోట మండలం తాళ్లపాలెంలోని అత్తగారింటికి వెళ్లాడు. అక్కడి నుంచి మంగళవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో తిరిగి బావమరిది మాడెం శ్రీనివాసరావుతో మల్కాపురం వెళ్లేందుకు బయలుదేరారు. మార్గ మధ్యలో పిసినికాడ వద్ద గల కనకదుర్గమ్మ గుడి వద్ద సడన్‌గా బ్రేక్ వేయడంతో ఇద్దరూ ద్విచక్రవాహనంపై నుంచి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న రాజేష్ తలకు తీవ్రమైంది. దీంతో 108 అంబులెన్స్ సహాయంతో అనకాపల్లి ఎన్‌టీఆర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్‌ఐ చెప్పారు. మృతుడి బావమరిది శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడుకి భార్య సంతోషికుమారి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడు ఒక క్యాంటీన్‌లో పనిచేస్తున్నాడు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

అనకాపల్లి టౌన్, మే 14 : స్థానిక విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి సమీపంలో ఆటో జారిపడి ఒక మహిళ మృతి చెందినట్టు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం గాజువాకలోని టీజీఆర్ నగర్‌కు చెందిన కె. లక్ష్మి (44) తన కుమార్తె కోమలి, డ్వాక్రా మహిళలతో ఆటోలో తుమ్మపాల గ్రామానికి వచ్చింది. సాయంత్రం తిరిగి వెళుతున్న సమయంలో అండర్‌బ్రిడ్జి సమీపంలో వెనుక కూర్చున్న తల్లి లక్ష్మి ఒక్కసారిగా పడిపోయిందని కుమార్తె కోమలి తెలిపింది. తలకు బలమైన గాయం కావడంతో హుటాహుటిన చికిత్స నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారని తెలిపింది. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాఫిక్ ఎస్‌ఐ సోమశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

కొట్లాటలో 20 మందిపై కేసు

ఎస్.రాయవరం, మే 14: ఎన్నికల ప్రక్రియలో భాగంగా మండలంలోని కొత్త రేవుపోలవరం పోలింగ్ కేంద్రం వద్ద సోమవారం వైసీపీ సర్పంచ్ మల్లె లోవరాజు, మాజీ సర్పంచ్ చోడిపల్లి బంగారి ఇరు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో ఆ ఇద్దరితో పాటు 20 మందిపై కేసు నమోదుచేసినట్టు ఎస్‌ఐ విభీషణరావు తెలిపారు. కొట్లాటకు చెందిన వీడియో ఆధారంగా అందులో ఉన్నవారందరిపై కేసు నమోదు చేశామని ఆయన చెప్పారు.

22న సింహాచలంలో నృసింహ జయంతి

సింహాచలం, మే 14: నృసింహస్వామి ఆవిర్భావ నక్షత్రం స్వాతిని పురస్కరించుకుని ఈనెల 22న నృసింహ జయంతిని, అదే రోజు అర్జిత స్వాతి నక్షత్ర హవనాన్ని నిర్వహించాలని వైదిక కమిటీ నిర్ణయించినట్టు సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి సింగాల శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈ మేరకు కార్యాచరణపై వైదిక, ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం రాత్రి ఆలయ కల్యాణ మండపంలో సమావేశమై సమగ్రంగా చర్చించారు. నృసింహ జయంతి, స్వాతి నక్షత్ర హవనం ఒకే రోజు జరపాల్సి ఉన్నందున ఉత్తర రాజగోపురం ఎదురుగా ఉన్న పాత కల్యాణ గ్రౌండ్స్‌లో హోమం నిర్వాహణకు ఏర్పాట్లు చేయాలని ఈఈ బి.రాంబాబును ఆదేశించారు. స్వాతి హోమంలో పాల్గొనదలచిన భక్తులు రూ.2500 చెల్లించి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొనేందుకు అవకాశం ఉందన్నారు. హోమం టికెట్లు సింహగిరిపై పీఆర్వో కార్యాలయం లేదా ఏపీ టెంపుల్స్‌ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో పొందవచ్చు నన్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు దేవస్థానానికి చెందిన కృష్ణాపురం గోశాలలో నృసింహ జయంతిని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అప్పన్నస్వామి కృపకు పాత్రులు కావాలన్నారు. సమావేశంలో ఏఈఓ ఎన్.ఆనందకుమార్, వీబీవీ రమణమూర్తి, కేకే రాజేంద్రకుమార్, నరసింహరాజు, ఈఈ డీజీ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

జూలో 21 నుంచి సమ్మర్ క్యాంపు

ఆరిలోవ, మే 14: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో ఈనెల 21 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు రెండు విడతలుగా వేసవి శిబిరం నిర్వహించనున్నట్టు క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొనదలచిన వారు రూ.500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఐదు సంవంత్సరా వయసు నుంచి 18 సంవత్సరాల వయసు వరకు బాలబాలికలు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఐదు నుంచి 11 సంవత్సరాల వయసు వారికి 21 నుంచి 25 తేదీ వరకు, 12 నుంచి 18 సంవత్సరాల వయసు వారికి 28 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ఇందులో ప్రధానంగా చిన్నారులకు కొత్త అనుభూతిని కలిగించేందుకు వీలుగా వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వన్య ప్రాణులు, బర్డ్‌వాచింగ్ తెలుసుకోవడం, గైడడ్ జూ టూర్, వన్య ప్రాణులకు అందించే వైద్య చికిత్స, వాటికి ఏర్పాటు చేసిన సౌకర్యాలను వివరిస్తామన్నారు. జూ వెటర్నరీ ఆస్పత్రిని సందర్శించే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమాలు చిన్నారులకు విజ్ఞానాన్ని అందిస్తాయని ఉత్సాహవంతులు 9440810213 నంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

17 నుంచి రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు

అనకాపల్లి టౌన్, మే 14 : స్థానిక గవరపాలెం వీవీ రమణ రైతు భారతిలో ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు మూడో రాష్ట్ర స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించనున్నట్టు జ్యోతి సరళ స్మారక కళాపరిషత్ కార్యదర్శి పీసీహెచ్. నాయుడు తెలిపారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సౌజన్యంతో 1974-75 ఎంహెచ్ స్కూల్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం ఆరు గంటలకు నాటిక ప్రారంభిస్తామన్నారు. 17న గుంటూరు వారి నీలోనా నీవే, అమృతహస్తం నాటికలు ప్రదర్శింపబడతాయన్నారు. 18న విజయవాడ వారిచే బంధం, నెల్లూరు వారిచే నాన్న బంగారం, 19న విశాఖ వారి కాశీవాసీ రావయ్య, విజయవాడ వారి మనఃసాక్షి నాటికలు ప్రదర్శింపబడతాయని తెలిపారు. ఆదేరోజు విశాఖపట్నం వారిచే అనగనగా ఒకరోజు నాటిక ప్రత్యేక ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ నాటిక పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

డబుల్ రైల్వే లైను నిర్మాణ పనులను తనిఖీ



లక్ష్మీపూర్ రోడ్డు వద్ద రైల్వే పనులు పరిశీలిస్తున్న డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్

విశాఖపట్నం, మే 14: వాల్తేరు డివిజన్ పరిధిలోని లక్ష్మీపూర్ రోడ్డు, సింగారం, టికిరి మధ్య 21.750 కి.మీ మేర జరుగుతున్న డబ్లింగ్ లైను నిర్మాణ పనులను డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. డబ్లింగ్ లైను ప్రాజెక్టులో భాగంగా కొత్తగా వేసిన పట్టాలు, వంతెనలు, 25టీ యాక్సిస్ లోడ్‌కు అనుగుణంగా నిర్మించిన వంపులను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన స్పీడ్‌ట్రయిల్ విజయవంతమై పూర్తిస్థాయిలో రైళ్ల రాకపోకలను అనుమతి లభించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా స్టేషన్ యార్డుల వద్ద కొత్త క్రాస్ ఓవర్లు, హై లెవెల్ ప్లాట్‌ఫామ్‌లు, బ్రిడ్జిలు నిర్మించారు. ఈ పర్యటనలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏజే.శ్రీనివాస్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎం.నన్నాన్‌వాలా, చీఫ్ బ్రిడ్జి ఇంజనీర్ వీఎస్‌కే. రాజ్‌కుమార్, చీఫ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్స్ అశోక్‌కుమార్, ఏడీఆర్ఎం సుధీర్‌కుమార్ గుప్తా, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	130.00
లైవ్ ధర	150.00
విత్ స్కిన్	270.00
స్కిన్ లెస్	280.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

అంచనాల్లో అభ్యర్థులు

- పోలింగ్ ముగియడంతో సమీక్షలు
- నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు
- తమకు 30 వేల మెజారిటీ ఖాయమంటున్న గంటా వర్గం
- అదే మెజారిటీ తమకు వస్తుందంటున్న ముత్తంశెట్టి
- 'తూర్పు'లో గెలుపుపై ఇరువురు అభ్యర్థుల్లోనూ ధీమా
- 30 వేల మెజారిటీ వస్తుందంటున్న 'నార్త్' కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు
- లక్షకు పైగా ఓట్లు వస్తాయంటున్న వైసీపీ అభ్యర్థి కేకే రాజు
- పార్టీ కేడర్‌కు గణబాబు పార్టీ
- విజయంపై ఆడారి ఆనంద్ విశ్వాసం
- మంచి మెజారిటీ వస్తుందంటున్న గాజువాక టీడీపీ అభ్యర్థి పల్లా
- 40 వేల మెజారిటీ: 'సౌత్' కూటమి అభ్యర్థి వంశీకృష్ణ
- బీచ్‌లో ఫ్యామిలీతో శ్రీభరత్ రిలాక్స్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

పోలింగ్ ముగిసింది. ఓటింగ్ శాతం కాసింత పెరిగింది. ఇది ఎవరికి లాభం?, ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయి?, ఏ అభ్యర్థి ఎంత మెజారిటీతో గెలుస్తారు?...ఇప్పుడు ఎక్కడ చూసినా ఇవే చర్చలు. దాదాపు మూడు నెలల నుంచి అభ్యర్థులు కూడా విశ్రాంతి లేకుండా పార్టీ కార్యక్రమాలు, ప్రచారాల్లో మునిగిపోయారు. రాత్రి, పగలు తేడా లేకుండా కేడర్‌తో కలిసి పనిచేశారు. సోమవారం రాత్రి 12 గంటల తరువాత కంటి నిండా కునుకు తీశారు. మళ్లీ మంగళవారం ఉదయం నుంచి చాలామంది పార్టీ కేడర్‌తో కూర్చొని గెలుపు, ఓటములపై సమీక్షలు ప్రారంభించారు. మండలం, గ్రామం, వార్డుల వారీగా పోలింగ్ ఎలా జరిగింది?, ఎక్కడ పార్టీకి ఎక్కువ ఓట్లు పడ్డాయి?...అనే అంశాలపై నాయకులు, కార్యకర్తల నుంచి సమాచారం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా చూసుకుంటే ఎవరికి విజయం దక్కుతుంది?, ఎంత మెజారిటీ వస్తుంది? అనే అంశాలపై ప్రతి ఒక్కరూ లెక్కలు వేసుకున్నారు. కొందరు తమదే విజయమన్న ధీమాతో ఉన్నారు.

విశాఖపట్నం టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ కుటుంబంతో కలిసి ఆర్కే బీచ్‌కు వెళ్లి సేదతీరారు. వైసీపీ తరపున పోటీ చేసిన బొత్స ఝాన్సీలక్ష్మి భర్త సత్యనారాయణతో కలిసి పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. గెలుస్తామనే విశ్వాసం వ్యక్తంచేశారు.

భీమిలి నియోజకవర్గంలో ప్రధాన అభ్యర్థులు ఇద్దరు ఎవరి పార్టీ కార్యాలయంలో మండల, గ్రామ, వార్డు నాయకులతో సమావేశమయ్యారు. ఆయా ప్రాంతాల వారీగా ఎంత మెజారిటీ వస్తుందో గంటా శ్రీనివాసరావు స్వయంగా రాసుకున్నారు. వేయి ఓట్ల మెజారిటీ వస్తుందని నాయకులు చెబితే...అందులో సగమే 500గా రాసుకున్నారు. అలా చూసుకుంటే 30 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తామని ఆయన అనుచరులు తెలిపారు. ఇక వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కూడా పార్టీ కార్యాలయంలో అందరితో సమావేశమై సమీక్షించుకున్నారు. తనకు 30 వేల ఓట్ల మెజారిటీ వస్తుందని తెలిపారు.

తూర్పు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు, వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఇద్దరూ పోటాపోటీగా ప్రచారం చేశారు. ఓటర్లను ఆకట్టుకోవడంలో కూడా పోటీ పడ్డారు. ఓటింగ్ కూడా బాగానే చేయించుకున్నారు. వెలగపూడి నాలుగోసారి విజయం ఖాయమని చెబుతుండగా, ఆయన వర్గీయులు మంచి మెజారిటీ వస్తుందంటున్నారు. ఇకపోతే వ్యాపారాలన్నీ పక్కనపెట్టి గత మూడు నెలలుగా ఎలా గెలవాలి? అనే అంశాలపైనే కసరత్తు చేసిన ఎంవీవీ వర్గం తాము తప్పకుండా గెలుస్తామని చెబుతున్నారు. పది వేల వరకు మెజారిటీ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఆయన తిరుమల వెళ్లినట్టు సమాచారం.

పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పెతకంశెట్టి గణబాబు విజయం తనదేనని ధీమాలో ఉన్నారు. మంగళవారం ఉదయం అంతా సమీక్షలు చేసుకొని సాయంత్రం నాయకులు, కార్యకర్తలు అందరినీ ఇంటికి పిలిపించుకొని కష్టపడి ఎన్నికల్లో పనిచేసిందుకు కృతజ్ఞతలు తెలిపి, వారికి విందు ఏర్పాటుచేశారు. వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ విజయంపై విశ్వాసంతో ఉన్నారు. తమకు కనీసం 20 వేల మెజారిటీ వస్తుందని ఆ పార్టీ వర్గీయులు చెబుతున్నారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఎవరికి వారే ధీమా వ్యక్తంచేస్తున్నారు.



టీడీపీ నాయకులు ఇచ్చిన లెక్కలను చూస్తున్న గంటా శ్రీనివాసరావు

కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు తనకు 30 వేల నుంచి 35 వేల ఓట్ల మెజారిటీ వస్తుందని నమ్మకం ఉందన్నారు. వైసీపీ అభ్యర్థి కేకే రాజు అయితే తాను ముందు నుంచి 1.1 లక్షల ఓట్లను సాధించాలనే టార్గెట్‌తో పనిచేశానని వివరించారు. నియోజకవర్గంలో 1.86 లక్షల ఓట్లు ఉండగా, వైసీపీకి లక్ష ఓట్లు దాటి తెచ్చుకోవాలని కష్టపడ్డామని, బూత్‌ల వారీగా సమీక్షించినప్పుడు లక్ష్యానికి చేరువలో ఉన్నామని తేలిందన్నారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కూటమి తరఫున పోటీ చేసిన జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ 30 వేల నుంచి 40 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తానని విశ్వాసం వ్యక్తంచేశారు. విజయంపై ఎటువంటి అనుమానం లేదని, అందుకే చాలారోజుల తరువాత కుటుంబంతో కలిసి ఇంట్లోనే ఉన్నానన్నారు. వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేశ్‌కుమార్ మూడోసారి కూడా గెలుస్తాననే నమ్మకంతో ఉన్నారు.

గాజువాకలో టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు జిల్లాలో అందరి కంటే ఎక్కువ మెజారిటీతో గెలుస్తారని ప్రచారం జరుగుతోంది. అక్కడ పోలైన ప్రతి వంద ఓట్లలో 60-65 ఓట్లు ఆయనకే పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. పల్లా శిబిరం కూడా అదే అంచనాలతో ఉంది. వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ వర్గం ఎక్కడా పెదవి విప్పడం లేదు.

పెందుర్తిలో కూటమి తరఫున పోటీ చేసిన జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు విజయంపై చాలా ధీమాగా ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంపైనా, అభ్యర్థిపైనా ఉన్న ప్రజా వ్యతిరేకతే తమకు ప్లస్ పాయింట్‌గా మారిందని, ఇంకా కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఎక్కువ ఓట్లు వచ్చేందుకు దోహదపడ్డాయన్నారు. మంచి మెజారిటీతో గెలుస్తామన్నారు. వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్ వర్గం మెజారిటీ ముఖ్యం కాదని, గెలవడం ఖాయమనే విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

తుమ్మపాలలో అధ్వానంగా పారిశుధ్యం

- వీధుల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాలు
- దుర్వాసనతో అవస్థలు పడుతున్న గ్రామస్థులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

తుమ్మపాల, మే 14 : అనకాపల్లి మండలం మేజరు పంచాయతీ తుమ్మపాలలో ఏ మూలన చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. రోజుల తరబడి చెత్తకుప్పలు నిల్వ ఉండిపోతుండడంతో దుర్వాసన వచ్చి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ చెత్త శునకాలు, పందులు స్వైర విహారం చేస్తూ మరింత రోత పుట్టిస్తున్నాయి. పలు సందర్భాల్లో పంచాయతీ అధికారులకు గ్రామస్థులు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

తుమ్మపాల మేజరు పంచాయతీలో 18 వార్డులుండగా దాదాపు 20వేల మంది జనాభా నివాసం ఉంటున్నారు. దాదాపు అన్ని వార్డుల్లో ఎక్కడికక్కడ చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. రోజుల తరబడి నిల్వ ఉండిపోవడంతో దుర్వాసన వస్తున్నది. మాంసం, కూరగాయలు, చేపల వ్యర్థాలు వేస్తుండడంతో అవి కుళ్లి దుర్వాసన రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీధుల్లో సంచరించాలంటే ముక్కు మూసుకుని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి దాపురించింది. స్థానికంగా నివాసం ఉంటున్న వారు దుర్వాసనకు ఇళ్లల్లో ఉండలేక నానా అవస్థలు పడుతున్నారు. దోమలు రాత్రి వేళల్లో స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పలు సందర్భాల్లో స్థానికులు పంచాయతీకి ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.



సచివాలయం-1 వద్ద చెత్తలో శునకాల స్వైర విహారం



తుమ్మపాల మెయిన్‌రోడ్డులో భారీగా పేరుకుపోయిన చెత్త

డివైడర్లపై కూడా చెత్త

తుమ్మపాల మెయిన్‌రోడ్డు సైతం చెత్తకుప్పలకు నిలయంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా నివాసం ఉంటున్న వారు, వ్యాపార సముదాయాలు నిర్వహించుకునే వారు చెత్తను నేరుగా తీసుకువచ్చి డివైడర్లపై పడేస్తున్నారు. దీంతో శునకాలు, పందులు డివైడర్లపై స్వైరవిహారం చేస్తూ ప్రయాణికులకు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. నివారించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. స్వచ్ఛ తుమ్మపాలగా తీర్చిదిద్దుతామన్న నాయకుల హామీలు అటకెక్కాయని పలువురు విమర్శిస్తున్నారు.



తుమ్మపాల వీధిలో భారీగా పేరుకుపోయిన చెత్త

పారిశుధ్య కార్మికుల కొరతతో ఇబ్బంది

తుమ్మపాలలో పారిశుధ్య కార్మికుల కొరత ప్రజలకు శాపంగా మారింది. 20వేల మంది జనాభా కలిగిన తుమ్మపాలలో 23 మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు, ముగ్గురు పర్మినెంట్ కార్మికులు పనిచేస్తున్నారు. దీంతో వార్డుల్లో చెత్తను తరలించేందుకు వారం రోజులకు పైగా పడుతున్నది. దీనికితోడు ఇటీవల జరిగిన ఎన్నికల విధులకు తుమ్మపాల పంచాయతీ నుంచే పారిశుధ్య కార్మికులను తరలించడంతో వారం రోజులుగా తుమ్మపాలలో పారిశుధ్యం లోపించింది. పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ ఉన్నప్పటికీ అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదు.

ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం

సంధిన చినబాబు, తుమ్మపాల



తుమ్మపాలలో రోజుల తరబడి చెత్త నిల్వలు పేరుకుపోయి ఉండిపోతుండడంతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం. భయంకరంగా దుర్వాసన వెదజల్లుతుండడంతో నిత్యం తలుపులు మూసుకుని ఉండాల్సి వస్తుంది. పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదులు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. తక్షణమే సమస్యను పరిష్కరించాలి.

ఎలమంచిలిలో అస్తవ్యస్త డ్రైనేజీలు

- కొన్నిచోట్ల మూసుకుపోయిన వైనం
- మరికొన్నిచోట్ల పూడికతో నిండిపోయాయి..
- ఫలితంగా రోడ్లపైనే మురుగు నీరు
- ఏళ్ల తరబడి పట్టించుకోని పాలకులు,అధికారులు

ఎలమంచిలి, మే 14 : పంచాయతీ నుంచి మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్ అయితే సౌకర్యాలు, వసతులు ఉంటాయని ఆశించిన పట్టణ ప్రజలకు నిరాశే మిగిలింది. ముఖ్యంగా మునిసిపాలిటీలో డ్రైనేజీ సమస్య జనాలను వేధిస్తోంది. విస్తరణ లేకపోయినప్పటికీ ఉన్న రోడ్లపై మురుగు నీరు ప్రవహించడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మునిసిపాలిటీలో డ్రైనేజీ సమస్యతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరణ చేస్తారని భావించిన ప్రజలకు ఏళ్ల తరబడి నిరాశే మిగులుతోంది. ఫలితంగా పలుచోట్ల రోడ్లపైనే మురుగు నీరు తాండవిస్తోంది. అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడంతో డ్రైనేజీలు మూసుకుపోయాయి. దీంతో పట్టణంలో చాలా మేరకు పల్లె వాతావరణమే కనిపిస్తున్నది. డ్రైనేజీల్లో పూడిక తీయకపోవడం, యానాద్రి కాలువ ఆధునికీకరణకు నోచుకోకపోవడంతో పట్టణ ప్రజలకు డ్రైనేజీ కష్టాలు తీరడం లేదు. ఫలితంగా యానాద్రి కాలువ దోమల ఆవాసకేంద్రంగా మారింది. విలీన వార్డుల్లో సైతం డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణకు చర్యలు తీసుకోకపోవడంతో రోడ్లపైనే వాడుక నీరు ప్రవహిస్తోంది. పట్టణంలో పెదపల్లి రోడ్డు, పరమేశ్వరి థియేటర్ వద్ద డ్రైనేజీ పూడుకుపోయినా అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. కట్టుపాలెం విలీన వార్డులో ప్రధాన రోడ్డుపైనే వాడుక నీరు పిల్ల చెరువును తలపించేలా ఉంది. అయినా మునిసిపాలిటీ ఇంజనీరింగ్, ప్రజారోగ్య శాఖ అధికారులకు ఇవేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పట్టణ స్థాయి పన్నులు చెల్లిస్తూ మౌలిక సదుపాయాలు లేకపోవడం పట్ల ఎలమంచిలి మునిసిపాలిటీ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం పూడిక తీయించాలనే ఆలోచన కూడా అధికారులు రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా పట్టణ ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాల చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మునిసిపాలిటీ విలీన వార్డు కట్టుపాలెంలో రోడ్డుపైనే మురుగు నీరు



పట్టణంలోని పెదపల్లి రోడ్డు వద్ద పూడుకుపోయిన డ్రైనేజీని పట్టించుకోని అధికారులు

పెందుర్తిలో ఈదురుగాలుల బీభత్సం

- పలుచోట్ల నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, విరిగిపడిన చెట్లు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెందుర్తి, మే 14: పెందుర్తిలో సోమవారం రాత్రి కురిసిన కురిసిన భారీ వర్షానికి బలమైన ఈదురుగాలులు తోడవ్వడంతో విద్యుత్ శాఖకు అపారమైన నష్టం వాటిల్లింది. గాలుల బీభత్సానికి పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పాటు చెట్లు స్తంభాలపై పడిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు నాలుగు గంటల పాటు అంతరాయం వాటిల్లింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత సిబ్బంది రాత్రింభవళ్లు శ్రమించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షం కారణంగా మండంలోని సరిపల్లి, గుర్రమ్మపాలెం, అక్కిరెడ్డిపాలెం, రాజయ్యపేట, వాలిమెరకల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలుచోట్ల విద్యుత్ స్తంభాలపై తాటిచెట్లతో పాటు పలు చెట్లు విరిగిపడడంతో వైర్లు తెగిపోవడంతో ముందస్తు జాగ్రత్తగా అధికారులు కరెంటు సరఫరాను నిలిపివేశారు. దీంతో సోమవారం రాత్రి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో సిబ్బంది ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖ ఏఈ బి.రవి, లైన్‌మన్ బి.నాయుడు, కాంట్రాక్టర్ జయసింహ ఆధ్వర్యంలో ఇరవై మంది సిబ్బంది యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. క్రేన్ సహాయంతో విద్యుత్ స్తంభాలపై పడిన చెట్లను తొలగించారు.

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి విజయం తథ్యం

- లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ

కొత్తూరు, మే 14: రాష్ట్రంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి విజయం తథ్యమని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా ఓటు వేసేందుకు ఎండలో సైతం వచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పొద్దుపోయినా ఓపికగా తమ ఓటును వినియోగించుకున్నారని చెప్పారు. ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని ఉత్సాహంగా ఓటు వేశారన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కరణం నాగేశ్వరరావు, కొమ్మూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జీ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది..

- జనసేన నాయకుడు

కొణతాల రామకృష్ణ

కొత్తూరు (అనకాపల్లి), మే 14 : సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో తప్పనిసరిగా కూటమి ప్రభుత్వం విజయం సాధించి అధికారంలోకి వస్తుందని జనసేన నాయకుడు కొణతాల రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మార్పు రావాలని ప్రజలంతా బహిరంగంగానే కూటమికి మద్దతు ప్రకటించారన్నారు. రాత్రి ఒంటి గంట అయినా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఉన్నారంటే తీర్పు ఏ విధంగా ఉండబోతుందో ఊహించవచ్చునన్నారు. కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కూటమి అధికారంలోకి రాగానే ప్రజల ఆకాంక్షల మేరకు సంక్షేమం అభివృద్ధి చెందడానికి రానున్న ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనకాపల్లిలో 79.8శాతం ఓట్లు నమోదయ్యాయని, వీటితో పోస్టల్ బ్యాలెట్ కలిపి ఫలితాలను జూన్ 4న వెలువడనున్నాయని చెప్పారు.

మూడోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ప్రధానమంత్రిగా మోదీ రాబోతున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు కావడం ఖాయమన్నారు. పదేళ్లుగా పవన్ కల్యాణ్ ప్రజాజీవితంలో ఉంటూ చేసిన పోరాటాలకు ఫలితం దక్కనుందన్నారు. అనంతరం టీడీపీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు మాట్లాడుతూ రామకృష్ణ వంటి వ్యక్తులను అభ్యర్థిగా నిర్ణయించడం వల్ల ఎటువంటి ఇబ్బందులు కలగలేదన్నారు.

సమన్వయంతో పోల్ మేనేజ్‌మెంట్ సజావుగా సాగిందన్నారు. ఈ సమావేశంలో బొడ్డేడ జోగినాయుడు, శ్రీరామదాసు గోవింద, తాడి రామకృష్ణ, మంగా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొణతాల రామకృష్ణ

అత్యధిక మెజారిటీతో గెలుస్తా : అనిత


నాయకులతో మాట్లాడుతున్న వంగలపూడి అనిత

నక్కపల్లి, మే 14 : పాయకరావుపేట అసెంబ్లీకి తాను అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం తన స్వగృహంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో పోలింగ్ సరళిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తన గెలుపు కోసం గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు ఎంతో కష్టపడి పనిచేశారన్నారు. జూన్ 4వ తేదీ ఎప్పుడు వస్తుందా, సంబరాలు ఎంత తొందరగా చేసుకుందామని పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నారని ఆమె తెలిపారు. సమావేశంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, కొప్పిశెట్టి వెంకటేశ్, జానకి శ్రీను, అమలకంటి అబద్ధం పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటర్లు నడుం బిగించారు : సుందరపు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న విజయకుమార్

అచ్యుతాపురం, మే 14: నియోజకవర్గం అభివృద్ధికి ఓటర్లు నడుంబిగించారని జనసేన ఎలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కూడా మార్పు కోరుకున్నారన్నారు. అందువల్లే ఎండకు కూడా లెక్క చేయకుండా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు కూడా గంటల తరబడి నిలబడి కసిగా ఓట్లు వేశారన్నారు. నియోజకవర్గంలో ఇంతవరకు కనీవినీ ఎరగనంత 86.6 శాతం ఓటింగ్ జరిగిందని, ఇది మార్పుకు చిహ్నం అని అన్నారు. టీడీపీ, బీజేపీ శ్రేణులు కూడా పార్టీలకతీతంగా కలిసి కట్టుగా పనిచేయడం వల్ల ఈ స్పందన వచ్చిందన్నారు. సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు రాజాన రమేష్ కుమార్, ధూళి రంగనాయకులు, జనపరెడ్డి నరసింగరావు, భైలపూడి శ్రీరామదాసు, దిన్‌బాబు, లాలం చందు, ద్వారపురెడ్డి బాపూజీ, డీఎస్ఎన్ రాజు, కోరుప్రోలు చిన్నారావు పాల్గొన్నారు.

ఘనంగా మరలతల్లి అమ్మవారి అనుపోత్సవం

సబ్బవరం, మే 14: సబ్బవరం మేజరు పంచాయతీ శివారు పెదనాయుడుపాలెం మరలతల్లి అమ్మవారి అనుపోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి ప్రజలు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. సాయంత్రం సాముగరిడీలు, కోలాటం, బాణసంచా పేలుళ్లతో అమ్మవారి అనుపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అమ్మవారిని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు పీబీవీఎస్ఎన్.రాజు దర్శించుకున్నారు.

సీబీఎస్ఈలో శ్రీప్రకాష్ విద్యార్థుల విజయభేరి


షేక్ నజ్నీన్ పట్జోషి పి.వర్షిణి విజయ్‌రిషి

పాయకరావుపేట, మే 14 : ఈ ఏడాది సీబీఎస్ఈ టెన్త్, ప్లస్-2 ఫలితాల్లో పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మంగళవారం విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్ అందజేసిన వివరాలిలా ఉన్నాయి. సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు షేక్ నజ్నీన్ 486/500, పెనుమత్స వర్షిణి 485/500, కృపాలిని పట్జోషి 484/500 మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచారన్నారు. అదేవిధంగా ప్లస్-2 ఫలితాల్లో వెదురుపాక విజయ్‌రిషి 91 శాతం మార్కులు సాధించాడన్నారు. తమ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. మ్యాథ్స్, తెలుగు సబ్జెక్టుల్లో తమ విద్యార్థులు 100కి 100 మార్కులు సాధించడం హర్షణీయమని విజయ్‌ప్రకాష్ చెప్పారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సీహెచ్‌వీకే.నరసింహారావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

అనకాపల్లి పట్టణంలో 75.79 శాతం పోలింగ్

అనకాపల్లి టౌన్, మే 14 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం అనకాపల్లి జీవీఎంసీ జోనల్ పరిధిలో జరిగిన పోలింగ్ ప్రక్రియలో 75.79 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 77046 మంది ఓటర్లకు 58,396 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యధిక వార్డుల్లో 70 శాతానికి పైగా పోలింగ్ జరిగింది. పోలింగ్ స్టేషన్ల వారీగా వివరాలిలా ఉన్నాయి. గాంధీనగరంలోని 156వ పోలింగ్ స్టేషన్‌లో 954 మందికి 634 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 157వ పోలింగ్ స్టేషన్‌లో 1021 మందికి 646 మంది, 158వ పోలింగ్ స్టేషన్‌లో 946 మందికి 533 మంది, 159లో 686కి 533, విజయరామరాజుపేటలోని 160వ పోలింగ్‌స్టేషన్‌లో 690కి 500 మంది, 161లో 944కి 707, 162లో 939కి 727 మంది , 163లో 899కి 635 మంది, 164లో 1305కి 1009 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. నరసింగరావుపేటలోని 165 పీఎస్‌లో 1,290కి 895, 166లో 621కి 440మంది, 167లో 365కి 253 మంది, ఉడ్‌పేటలోని 168 పీఎస్‌లో 641కి 437 మంది, 169లో 731కి 564 మంది, 170లో 800కి 505 మంది, 171లో 957కి 796 మంది, 172లో 858కి 687 మంది, 173లో 568కి 456 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. లక్ష్మీదేవిపేటలోని 174 పీఎస్‌లో 632కి 493 మంది, 175లో 999కి 846 మంది, 176లో 798కి 642, 177లో 622కి 507 మంది నమోదైంది. వేల్పులవీధి 178వ పీఎస్‌లో 749కి 557 మంది, 179లో 916కి 664 మంది, 180లో 838కి 535 మంది), 181లో 716కి 570 మంది, 182లో 558కి 394 మంది , 183లో 605కి 448 మంది, 184లో 540కి 454 మంది, భీమునిగుమ్మం 185వ పీఎస్‌లో 814కి 631 మంది , 186లో 776కి 643 మంది , 187లో 905కి 625 మంది, 188లో 1018కి 816 మంది ఓటు వేశారు. భీమునిగుమ్మం కోట్నీవీధి 189 పీఎస్‌లో 872కి 645 మంది, 190లో 869కి 654 మంది, 191లో 1070కి 791 మంది, 192లో 907కి 601 మంది, పెద్దిరాజుపేట 193 పీఎస్‌లో 697కి 494 మంది, 194లో 694కి 544 మంది, పిళ్లా వారివీధి 195లో 625కి 469 మంది, 196లో 1017కి 734 మంది, చిన్నవీధి 197లో 725కి 467 మంది, 198లో 746కి 648 మంది, 199లో 497కి 380 మంది, 200లో 597కి 443 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మెయిన్‌రోడ్డులోని 201 పీఎస్‌లో 745కి 565 మంది, 202లో 744కి 446 మంది , 203లో 864కి 663 మంది, 204లో 1083కి 648 మంది, 205లో 1186కి 780 మంది, 206లో 822కి 669, 207లో 1051కి 780 మంది నమోదైంది. 208 పీఎస్‌లో 919కి 695 మంది, 209లో 824కి 601 మంది, కస్పావీధి 210లో 655కి 528 మంది, 211లో 552కి 428 మంది, 212లో 1203కి 848 మంది, నిదానందొడ్డి 213లో 824కి 607 మంది, 214లో 1426కి 1052 మంది, 215లో 1119కి 885 మంది, 216లో 844కి 722 మంది, 217లో 1123కి 854 మంది, 218లో 1337కి 1016 మంది, 219లో 1466కి 1097 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. గవరపాలెంలోని 220లో 1287కి 958 మంది, 221లో 1141కి 890 మంది, 222లో 946కి 740 మంది, 223లో 1004కి 825 మంది, 224లో 728కి 545 మంది, 225లో 794కి 640 మంది, 226లో 1283కి 994 మంది, సంతబయలు 227లో 862కి 735 మంది, 228లో 728కి 582 మంది, 229లో 1312కి 1047 మంది, 230లో 1060కి 826 మంది, 231లో 773కి 674 మంది, 232లో 1013కి 814 మంది, 233లో 870కి 620 మంది , 234లో 841కి 635 మంది, కొప్పాక 235లో 1147కి 919 మంది, 236లో 714కి 592 మంది, 246లో 1475కి 1232 మంది , 247లో 506కి 454 మంది, కెఎన్‌ఆర్‌పేట 248లో 961కి 633 మంది, 249లో 1201కి 1027 మంది, వల్లూరు 250లో 1000కి 933 మంది, 251 పీఎస్‌లో 596కి 545 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పరవాడలో పోలింగ్ 79.99 శాతం

పరవాడ, మే 14 : సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో 79.99 శాతం పోలింగ్ జరిగింది. గతేడాది కంటే ఐదు శాతం పెరిగింది. సోమవారం జరిగిన ఎన్నికల్లో మండలంలో 64,461 మంది ఓటర్లుకు గాను 50,013 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2019 ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో ఐదు శాతం పోలింగ్ పెరిగింది. మండలం మొత్తం మీద 63 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. బూత్‌ల వారీగా నమోదైన ఓట్ల వివరాలిలా ఉన్నాయి. మండలంలోని 208 పోలింగ్ బూత్‌లో 934 ఓట్లకు గాను 765 ఓట్లు, 209 బూత్‌లో 1267 ఓట్లకు గాను 1044 ఓట్లు పోలయ్యాయి. 210 పోలింగ్ బూత్‌లో 1019 ఓట్లకు 850 ఓట్లు, 211 బూత్‌లో 648 ఓట్లకు గాను 562, 212బూత్‌లో 1421 ఓట్లకు గాను 1190, 213 బూత్‌లో 564 ఓట్లకు గాను 493 పోలయ్యాయి. 214 బూత్‌లో 731 ఓట్లకు గాను 658, 215బూత్‌లో 934 ఓట్లకు గాను 758, 215ఏబూత్‌లో 724 ఓట్లకు గాను 581, 216లో 1215 ఓట్లకు గాను 999, 217బూత్‌లో 1097 ఓట్లకు గాను 809 ఓట్లు పోలయ్యాయి. 218లో 1233 ఓట్లకు గాను 871, 219బూత్‌లో 1265 ఓట్లకు గాను 907, 220లో 1329 ఓట్లకు గాను 1198, 221లో 1037 ఓట్లకు గాను 929, 222లో 1144 ఓట్లకు గాను 1001, 223లో 1053 ఓట్లకు గాను 919 ఓట్లు పోలయ్యాయి. అలాగే 224లో 1038 ఓట్లకు గాను 883, 225లో 1370 ఓట్లకు గాను 1096, 226లో 829 ఓట్లకు గాను 736, 227లో 478 ఓట్లకు గాను 437, 228లో 1211 ఓట్లకు గాను 977, 229లో 1211 ఓట్లకు గాను 1003, 230లో 1210 ఓట్లకు 944, 231లో 1360 ఓట్లకు 1093, 232లో 1023 ఓట్లకు 877, 233లో 1419 ఓట్లకు 1057, 234లో 1419 ఓట్లకు 1051, 235లో 1398 ఓట్లకు 979, 236లో 1428 ఓట్లకు 1110, 237లో 1353 ఓట్లకు 939 ఓట్లు పోలయ్యాయి. అలాగే 238లో 731 ఓట్లకు 414, 239లో 542 ఓట్లకు 303, 240లో 765 ఓట్లకు 449, 241లో 580 ఓట్లకు 316, 242లో 898 ఓట్లకు 429, 243లో 1005 ఓట్లకు 458, 244లో 1459 ఓట్లకు 1063, 245లో 1209 ఓట్లకు 908, 246లో 919 ఓట్లకు 796, 247లో 640 ఓట్లకు 569, 248లో 656 ఓట్లకు 604 ఓట్లు పోలయ్యాయి. 249లో 741 ఓట్లకు 627, 250లో 704 ఓట్లకు 629, 251లో 926 ఓట్లకు 754, 252లో 816 ఓట్లకు 675, 253లో 830 ఓట్లకు 701, 254లో 1104 ఓట్లకు 926, 255లో 644 ఓట్లకు 290, 256లో 930 ఓట్లకు 670, 257లో 1015 ఓట్లకు 658, 258లో 1133 ఓట్లకు 765, 259లో 810 ఓట్లకు 573, 260లో 1368 ఓట్లకు 1062, 261లో 1197 ఓట్లకు 966, 262లో 1317 ఓట్లకు 973, 263లో 1022 ఓట్లకు 824, 264లో 705 ఓట్లకు 555, 265లో 716 ఓట్లకు 538, 266లో 865 ఓట్లకు 672, 267లో 472 ఓట్లకు 388, 268లో 1194 ఓట్లకు 906, 269లో 1201 ఓట్లకు 974, 270లో 1120 ఓట్లకు 862 ఓట్లు పోలయ్యాయి.

అచ్యుతాపురంలో 85.5 శాతం

» ఓటర్లు పెరిగినా 2019 కన్నా తగ్గిన ఓటింగ్ శాతం

అచ్యుతాపురం, ఏప్రిల్ 14: మండలంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో 85.5 శాతం పోలింగ్ జరిగింది. మండలంలోని 33 పంచాయతీల్లో 72 పోలింగ్ బూత్‌లుండగా 62,350 ఓటర్లున్నారు. ఇందులో 53,500 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జగ్గన్నపేటలో 780 మందికి 724 మంది ఓటు వేశారు. ఖాజీపాలెంలో 1133 ఓటర్లుండగా 1065 మంది, పెదపాడులో 1868 ఓట్లకు 1462, తిమ్మరాజుపేటలో 1620ఓట్లకు 1444, హరిపాలెంలో 2826 ఓట్లకు 2415, ఎర్రవరంలో 917 ఓట్లకు 845, ఉప్పవరంలో 630 ఓట్లకు 575, ఎంజేపురంలో 2028 ఓట్లకు 1751, చోడపల్లిలో 1964 ఓట్లకు 1711, కొండకర్లలో 1282 ఓట్లకు 1132, చీమలాపల్లిలో 2072 ఓట్లకు 1883, ఆవసోమవరంలో 797 ఓట్లకు 722, ఇరువాడలో 1071 ఓట్లకు 983, దొప్పెర్ల 1225 ఓట్లకు 1109, నునపర్తిలో 1329 ఓట్లకు 1217, భోగాపురంలో 1151 ఓట్లకు 1017, జంగులూరులో 682 ఓట్లకు 573, అచ్యుతాపురం 1415 ఓట్లకు 1136, దుప్పితూరులో 1506 ఓట్లకు 1388, మార్టూరులో 820 ఓట్లకు 737, వెదురువాడలో 967 ఓట్లకు 809, చిప్పాడలో 1442 ఓట్లకు 961, మడుతూరులో 2179 ఓట్లకు 1617, దోసూరులో 1070 ఓట్లకు 954, తంతడిలో 1034 ఓట్లకు 913, రాజానపాలెంలో 793 ఓట్లకు 642, గండివానిపాలెంలో 755 ఓట్లకు 691, రావిపాలెంలో 402 ఓట్లకు 382, నడింపల్లిలో 320 ఓట్లకు 298, కుమారపురంలో 640 ఓట్లకు 571, గొర్లె ధర్మవరంలో 1366 ఓట్లకు 1144, పూడి ఆర్ ఆర్ కాలనీలో 1169 ఓట్లకు 1009, వెదురువాడలో 967 ఓట్లకు 809, చినపూడిలో 167 ఓట్లకు 148, ఉద్దపాలెంలో 570 ఓట్లకు 481, మల్లవరంలో 851ఓట్లకు 792, అందలాపల్లిలో 1900 ఓట్లకు 1706, మోసయ్యపేటలో 1596 ఓట్లకు 1283, రామన్నపాలెంలో 1076 ఓట్లకు 923, ఆవరాజాంలో 1094 ఓట్లకు 1010 ఓట్లు పోలయాయి. ఇక మండలంలో అతి పెద్ద పంచాయతీ ఆయిన పూడిమడక పది వార్డుల్లో 8,632 మంది ఓటర్లుండగా 7,117 మంది ఓటుహక్కుని వినియోగించుకున్నారు. అలాగే మండలంలో మరో పెద్ద పంచాయతీ అయిన దిబ్బపాలెంలో 7510 ఓటర్లుండగా 6160 మంది తమ ఓటుని వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా 2019లో మండలంలో 27 పంచాయతీల్లో. మొత్తం ఓటర్లు 58,613 మంది ఉండగా 50,760 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అప్పట్లో 86.6 శాతం మంది తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఈసారి మండలంలో 33 పంచాయతీల్లో 3750 మంది ఓటర్లు కూడా పెరిగారు. కాని 2019తో పోల్చుకుంటే ఓటింగ్ శాతం తగ్గింది.

మాజీ మంత్రి దాడిని కలిసిన సీఎం రమేశ్



అనకాపల్లి టౌన్, మే 14: సార్వత్రిక ఎన్నికలు ముగిసిన సందర్భంగా బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేశ్ మంగళవారం మాజీ మంత్రి దాడి వీరభద్రరావును మర్యాదపూర్వకంగా కలిశారు. సంతబయలులోని ఆయన నివాసానికి సీఎం రమేశ్, సోదరుడు రాజేష్, కుమారుడు రిత్విక్‌లతో కలిసి వచ్చారు. వీరికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. పోలింగ్ సరళిపై సీఎం రమేశ్, దాడి చర్చించుకున్నట్టు తెలిసింది.

పాయకరావుపేటలో 82.41 శాతం పోలింగ్

» గత ఎన్నికల కంటే 12 శాతం పెరిగిన ఓటింగ్

» జన జాతరను తలపించిన పోలింగ్ కేంద్రాలు


కుమారపురంలో 124, 125 పోలింగ్ కేంద్రాల వద్ద సోమవారం రాత్రి 9 గంటలవుతున్నా బారులు తీరిన ఓటర్లు

పాయకరావుపేట/నక్కపల్లి, మే 14: పాయకరావుపేట నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 82.41 పోలింగ్ శాతం నమోదైంది. నియోజకవర్గంలో పురుషులు 1,23,363, మహిళలు 1,27,379, ఇతరులు ఇద్దరు కలిపి మొత్తం 2,50,744 మంది ఓటర్లుండగా 292 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పురుషులు 1,02,464, మహిళలు 1,04,161, ఇతరులు ఒకరు కలిపి 2,06,626(82.41శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 70.57 శాతం ఓట్లు పోలవగా.. ఈసారి ఎన్నికల్లో 82.41 శాతం నమోదై.. గతంలో కంటే 12శాతం పెరిగింది. ఈ ఎన్నికల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు తరలిరావడంతో పోలింగ్ బూత్‌ల వద్ద జన జాతరను తలపించింది. పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు తరచూ మొరాయించడంతో పోలింగ్ ఆలస్యం కావడంతో పాయకరావుపేట మండలం కుమారపురం, పెంటకోటతో పాటు పలుచోట్ల రాత్రి 9 గంటలు తరువాత కూడా పోలింగ్ జరిగింది. నక్కపల్లి మండలం దోసలపాడులోని పోలింగ్ కేంద్రంలో అయితే తెల్లవారుజామున 3 గంటల వరకు పోలింగ్ జరిగింది. నియోజకవర్గం నుంచి ఉద్యోగ, ఉపాధి కోసం వలస వెళ్లినవారిలో అత్యధికులు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికలకు రెండు రోజుల ముందే తమ స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి కనిపించింది. ఇదిలా ఉంటే ఈసారి ఎన్నికల్లో పెరిగిన ఓట్ల శాతం ఏ పార్టీకి లాభపడుతుంతో తెలియాలంటే జూన్ 4వ తేదీ వరకు ఆగాలి.

ఎలమంచిలిలో పోటెత్తిన ఓటర్లు

» 85.66 పోలింగ్ శాతం

» గత ఎన్నికల కంటే పెరిగిన ఓటింగ్


ఎలమంచిలిలో సోమవారం జరిగిన పోలింగ్‌లో ఉత్సాహంగా ఓటు వేస్తున్న ఓటర్లు

ఎలమంచిలి, మే 14 : ఈసారి జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారు. గత ఎన్నికల్లో కంటే ఈసారి ఓటర్లలో చైతన్యం వెల్లివిరిసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ఓటర్లు దూరాభారం చూడకుండా మండే ఎండను సైతం లెక్క చేయకుండా ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రధానంగా పురుషులు కంటే మహిళలు ముందుకు వచ్చి అధికంగా ఓటు వేయడం విశేషం. ఎలమంచిలి నియోజకవర్గంలో గత ఎన్నికల్లో 84.1 శాతం నమోదు కాగా, ఈ ఎన్నికల్లో 86.66 శాతం ఓటింగ్ నమోదు కావడం ఓటర్లలో వచ్చిన చైతన్యానికి నిదర్శనమని చెప్పవచ్చు. ఎలమంచిలి నియోజకవర్గం 4 మండలాల్లోనూ 246 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని 2,06,394 ఓట్లలో 1,76,807 ఓట్లు పోలయ్యాయి. వీరిలో మహిళలు 90,492, పురుషులు 86,315 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలమంచిలి మండలంలో 88.75 శాతం, మునిసిపాలిటీలో 81.13 శాతం పోలింగ్ నమోదైంది. మునిసిపాలిటీలో కొత్తపాలెం బూత్‌లో అత్యధికంగా 93.22 శాతం పోలింగ్ నమోదైంది. ఎలమంచిలి మునిసిపాలిటీలో పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సరళి ఈ విధంగా ఉంది. పట్టణంలో 25వ నంబరు బూత్‌లో 1173 ఓట్లకు 975, 26లో 1128 ఓట్లకు 1057, 31లో 1129 ఓట్లకు 753, 32లో 1048 ఓట్లకు 782, 33లో 984 ఓట్లకు 689, 34లో 836 ఓట్లకు 634 ఓట్లు పోలయ్యాయి. అలాగే 35 పీఎస్‌లో 791 ఓట్లకు 573, 36లో 874 ఓట్లకు 628, 37లో 630 ఓట్లకు 509, 38లో 752 ఓట్లకు 448, 39లో 1217 ఓట్లకు 798, 40లో 881 ఓట్లకు 597, 41లో 687 ఓట్లకు 473, 42లో 931 ఓట్లకు 717, 43లో 730 ఓట్లకు 514, 44లో 833 ఓట్లకు 548, 45లో 919 ఓట్లకు 714, 46లో 696 ఓట్లకు 564, 47లో 629 ఓట్లకు 514, 48లో 797 ఓట్లకు 648, 49లో 864 ఓట్లకు 706, 50లో 761 ఓట్లకు 639, 51లో 803 ఓట్లకు 635, 52లో 1453 ఓట్లకు 1152, 53లో 1249 ఓట్లకు 1029, 54లో 1049 ఓట్లకు 925, 62లో 1121 ఓట్లకు 1045 ఓట్లు నమోదయ్యాయి.

79.77 శాతం పోలింగ్

... 5వ పేజీ తరువాయి

ఈసారి పోలింగ్ పెరగకపోవడంతో ప్రభుత్వ వ్యతిరేకత ఏ మేర ఉందనేది అంచనాలకు దొరకడం లేదు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, ఎలమంచిలి, పాయకరావుపేట, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. జిల్లాలో అత్యధికంగా మాడుగుల నియోజకవర్గంలో 86.02 శాతం, అత్యల్పంగా పెందుర్తిలో 67.66 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో చోడవరం, మాడుగుల, ఎలమంచిలి, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరిగింది. అనకాపల్లి, పెందుర్తి నియోజకవర్గాల్లో కాస్త తగ్గింది.

నేతల ఇళ్ల వద్ద కోలాహలం

... 5వ పేజీ తరువాయి

ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్‌ను ఆయన ఇంటి వద్ద కలిశారు. మండలాల వారీగా ఓటింగ్ సరళి సమీక్షించుకొని గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో మహిళలు, వృద్ధులు భారీగా ఓటు హక్కు వినియోగించుకున్నారని వైసీపీ నాయకులు అంటున్నారు. గతంలో కంటే భారీ మెజారిటీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి తినిపించారు.

విజయం ఎవరి పక్షమో?

... 5వ పేజీ తరువాయి

ముఖం చాటేయడం, కొన్ని చోట్ల తక్కువ మందికి పంచి, మిగిలినది నొక్కేయడం వంటి వ్యవహారాలు పార్టీ వర్గాల్లో ప్రధాన చర్చకు వచ్చింది.

ఓటింగ్ సరళిపై ఆరా

ఎలమంచిలి: ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సోమవారం జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ సరళిపై ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. గెలుపోటములపై అనుచరులు, పార్టీ ముఖ్య నేతలతో చర్చిస్తున్నారు. నియోజకవర్గంలో ఏ మండలం నుంచి ఎంత శాతం ఓట్లు పడతాయనే సమాచార సేకరణలో నిమగ్నమయ్యారు. ఎలమంచిలి మునిసిపాలిటీతో పాటు నియోజకవర్గంలో గెలుపును ప్రభావితం చేసే గ్రామాల్లోని పోలింగ్ సరళిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలు భద్రం

... 5వ పేజీ తరువాయి

మొత్తం 1,828 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగాయి. ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నమోదు చేయగా, ఆయా ఈవీఎంలను ఇక్కడే భద్రపరిచారు. జూన్ 4వ తేదీనఈవీఎంలలో ఓటర్లు వేసిన ఓట్లును లెక్కించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.

బార్ అసోసియేషన్ కార్యవర్గం బాధ్యతల స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం

అనకాపల్లి టౌన్, మే 14 : అనకాపల్లి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం బాధ్యతలు స్వీకరించింది. ఎన్నికల అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా ఎంజేవీఎన్ కుమార్, కార్యదర్శిగా దుర్గారావు, ఉపాధ్యక్షులుగా రోజా, సహాయ కార్యదర్శిగా తులసీ, కోశాధికారిగా సందీప్‌లు బాధ్యతలు చేపట్టారు. స్పోర్ట్స్ సెక్రటరీగా మోహన్, లైబ్రేరియన్‌గా జగపతి, మహిళా ప్రతినిధిగా కుసుమ కార్యవర్గసభ్యులు బార్ అసోసియేషన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కోర్టు కొత్త భవనం నిర్మాణం కోసం అందరం సమన్వయం చేసుకుంటూ కృషి చేద్దామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమార్ పేర్కొన్నారు.

గాయపడిన వ్యక్తిని పరామర్శించిన కొణతాల



ఆదిత్యను పరామర్శిస్తున్న కొణతాల రామకృష్ణ

కొత్తూరు, మే 14 : పట్టణంలోని రింగురోడ్డులో జరిగిన ప్రమాదంలో గాయపడిన పొన్నాడ రవికుమార్ కుమారుడు ఆదిత్యను జనసేన అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ మంగళవారం పరామర్శించారు. పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదిత్య పరిస్థితిని తెలుసుకొన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు

అనకాపల్లి టౌన్, మే 14 : స్థానిక ఏఎంఏఎం రోటరీ కంటి ఆస్పత్రిలో మంగళవారం ఎనిమిది మంది పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు జరిగాయి. సోమవారం ఆస్పత్రికి 23 మంది కంటి పరీక్షలకు హాజరుకాగా వారికి నేత్ర వైద్య సహాయకులు పి.దేవి కంటి పరీక్షలు నిర్వహించి, ఎనిమిది మందికి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. ఈ మేరకు మంగళవారం కంటి ఆస్పత్రిలో 8 మందికి డాక్టర్ కె.మల్లేశ్వరరావు ఐఓఎల్ కంటి ఆపరేషన్లు నిర్వహించారు. ఐదు రోజులకు మందులను ఉచితంగా అందజేశామని ఆస్పత్రి కమిటీ చైర్మన్ జవహర్ తెలిపారు.

వాణిజ్యవేత్త వెంకటజగ్గారావు కన్నుమూత


వెంకట జగ్గారావు (ఫైల్ ఫొటో)

అనకాపల్లి టౌన్, మే 14: స్థానిక గవరపాలెంకు చెందిన ప్రముఖ వాణిజ్యవేత్త పీలా వెంకటజగ్గారావు (74) మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును కూడా వినియోగించుకున్నారు. నూకాంబిక ఆలయ చైర్మన్‌గా వ్యవహరించి, ఆలయ అభివృద్ధికి కృషిచేశారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వెంకటజగ్గారావు మృతి వార్త తెలియడంతో బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి, టీడీపీ నేతలు పీలా గోవింద సత్యనారాయణ, బుద్ధ నాగజగదీశ్వరరావు, దాడి రత్నాకర్, కేకేవీపీ నారాయణరావు, వైసీపీ నేతలు బొడ్డేడ ప్రసాద్, భీశెట్టి వరహా సత్యవతి, బెల్లం వర్తకులు, జార్జిక్లబ్ సభ్యులు జగ్గారావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత

ఎలమంచిలి, మే 14: ఎస్.రాయవరం మండలం దార్లపూడి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కొత్తలి 11 కేవీ ఫీడర్ లైన్ నిర్వహణ పనుల్లో భాగంగా బుధ, గురువారాలు పలు గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటలు వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ(ఆపరేషన్స్)తెలిపారు. ప్రత్యామ్నాయం ఉన్న చోట సరఫరా ఇస్తామన్నారు. అదే విధంగా ఉదయం 6 గం నుంచి 10 గం వరకూ, 12 గంటల నుంచి 2 గంటల వరకూ వ్యవసాయ కనెక్షన్లకు సరఫరా చేస్తామన్నారు. ఈ కారణంగా మండలంలోని కొత్తలి, పేరంటాలపాలెం, ములకలాపల్లి, మన్యంపాలెం గ్రామాలకు సరఫరా ఉండదని తెలిపారు.

గాయపడిన యువకుడిని పరామర్శించిన సుందరపు


రవి యాదవ్‌ని పరామర్శిస్తున్న విజయకుమార్

అచ్యుతాపురం, మే 14: సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ సమయంలో జరిగిన తగాదాలో తీవ్రంగా గాయపడిన పుర్రే రవి యాదవ్‌ను మంగళవారం జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్ పరామర్శించారు. మండలంలోని మోసయ్యపేట బూత్‌లో ఒక వలంటీర్ జనసేనకు చెందిన ఓటర్ని బలవంతంగా వైసీపీ ఓటు వేయించడానికి ప్రయత్నించడంతో టీడీపీ శ్రేణులు అడ్డుకున్నారు. ఇందులో మండలంలో సీనియర్ టీడీపీ నాయకుడు పుర్రే శ్రీనివాస యాదవ్ కుమారుడు రవి యాదవ్ తీవ్రంగా గాయపడ్డాడు. రవిని గాజువాకలో గల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. రవిని మంగళవారం విజయకుమార్ పరామర్శించి ధైర్యం చెప్పారు.

టెన్త్ విద్యార్థులకు సత్కారం


ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

కొత్తూరు, మే 14 : అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన కరణం సంజన (588), ఎం.వరుణ్ సందేశ్ (587), కే.జై రాజ్ (586) విద్యార్థులను మంగళవారం సత్కరించారు. స్థానిక వైఎంవీపీ హాలులో జిల్లా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ అధ్యక్షుడు పెతకంశెట్టి శివ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి జ్ఞాపిక, నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన సొంత నిధులతో విద్య, వైద్య రంగాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టామన్నారు. పాఠశాలలు తెరిచిన తరువాత దశలవారీగా ఆగస్టు 15 లోపు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులున్న పాఠశాలలకు వెళ్లి అక్కడ ఆ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ధ్రువపత్రాలతోపాటు జ్ఞాపిక, నగదు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు మారిశెట్టి వెంకట అప్పారావు, అసోసియేషన్ ప్రతినిధులు వెలగా కాశీపతి, నూకయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.



టి.అర్జాపురంలో పోటెత్తిన మహిళలు

రావికమతం మండలంలో 85 శాతం..

రావికమతం: మండలంలో పోలింగ్ శాతం మునుపెన్నడూ లేని విధంగా 85 శాతం నమోదైంది. గత ఎన్నికల్లో 80.30 శాతం కాగాఈ ఏడాది ఐదు శాతం పెరిగింది. మండలంలో ప్రస్తుతం 55649 మంది ఓటర్లు ఉండగా 47,532 మంది ఓటు వేశారు. 28 గ్రామ పంచాయతీలలో 61 పోలింగ్ కేంద్రాలను ఆరు క్లస్టర్‌లుగా విభజించారు. చీమలపాడు పంచాయతీ పరిధిలో 1886 ఓట్లుగాను 1618 ఓట్లు పోలయ్యాయి. జెడ్.కొత్తపట్నంలో 1359 ఓట్లు గాను 1,127 పోలైయ్యాయి. ధర్మవరంలో 319కు 276, గంపవానిపాలెంలో 1296 ఓట్లగాను 1200, జెడ్. బెన్నవరం 1235ఓట్లుగాను 1,108 పోలయ్యాయి. దొండపూడి 3106 ఓట్లుగాను 2587, కొత్తకోట మేజరు పంచాయతీలో 9033 ఓట్లగాను 7148 ఓట్లు పోలయ్యాయి. కన్నంపేటలో 1,119 ఓట్లగాను 926, వమ్మవరంలో 1039 ఓట్లకు గాను 916, మర్రివలసలో 1050 ఓట్లగాను 923, మత్స్యవానిపాలెంలో 948 ఓట్లగాను 879, ఆర్.కొత్తూరు 664కు 621,పి.పొన్నవోలులో 1322 ఓట్లుగాను 1193, టి.అర్జాపురంలో 4,130ఓట్లగాను 3,5 97, కొట్నాబిల్లిలో 756 ఓట్లగాను 691, కవ్వగుంటలో 766 ఓట్లుగాను 704, కెబిపి అగ్రహారంలో 695 ఓట్లగాను 652, కొమిరలో 781 ఓట్లుగాను706, చినపాచిలలో 2078 ఓట్లగాను 1842, గుమ్మాళ్లపాడులో 1076 ఓట్లగాను 990, రావికమతంలో 3619 ఓట్లగాను 2991, గర్నికంలో 1204 ఓట్లకు 1057, మేడివాడలో 3687కు 3090, మరుపాకలో 2388కు 2005, గుడివాడలో 2,683 ఓట్లుగాను 2,096 పోలయ్యాయి. గుడ్డిపలో 1846 ఓట్లగాను 1599, గొంపలో 1766 ఓట్లుగాను 1465, తట్టబందలో 2037 ఓట్లగాను 1784, తోటకూరపాలెంలో 2,041 ఓట్లగాను 1741 ఓట్లు పోలయ్యాయి. మేడివాడ, మరుపాక, చినపాచిల, కిత్తంపేట, మర్రివలస పోలింగ్ కేంద్రాలలో రాత్రి పది గంటల వరకూ పోలింగ్ కొనసాగింది. కిత్తంపేట, మర్రివలస గ్రామాలలో విద్యుత్ లేక చీటిలోనే ఓటర్లు రాత్రి పది గంటల వరకూ ఉండి మరి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కొమరవోలు తల్లి జాతర మహోత్సవం రేపు

రోలుగుంట, మే 14 : మండలంలోని కొమరవోలు గ్రామంలోని గురువారం కొమరవోలు తల్లి జాతర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ గొర్లె చెల్లమ్మనాయుడు తెలిపారు. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ జాతర సందర్భంగా గ్రామంలో గురువారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవాలని కోరారు.

నేడు చీడికాడలో ఆలయ కౌలు భూముల వేలం

చోడవరం, మే 14: చీడికాడలో ఈనెల 15వతేదీన బుధవారం రామాలయం, శ్యామలాంబ ఆలయాలకు చెందిన 12 ఎకరాల 78 సెంట్ల భూముల కౌలు వేలం నిర్వహిస్తున్నట్టు స్థానిక దేవదాయశాఖ ఈవో ఎస్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. రైతులు చీడికాడలో నిర్వహించనున్న వేలంలో నేరుగా పాల్గొనవచ్చని ఈవో సూచించారు.

గణేష్ మాలధారణలో మాజీ ఎమ్మెల్యే రాజు



గణేష మాలధారణలో మాజీ ఎమ్మెల్యే రాజు

చోడవరం, మే 14: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగియడంతో మంగళవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు గణేష్ మాలధారణ చేపట్టారు. స్థానిక గణేశ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం రాజు, గణేష మాలధారణ చేపట్టారు. ప్రతిసారీ ఎన్నికలు ముగిసిన తర్వాత రాజు గణేష మాల ధరించడం, ఫలితాల వెల్లడి అనంతరం మాల దీక్ష విరమించడం ఆనవాయితీగా పాటిస్తున్నారు. ఈసారి ఆయన ఆంజనేయ స్వామి మాలధారణ చేపట్టారు. మాలధారణ అనంతరం ఆయన నేతలతో సమావేశం నిర్వహించారు.

మోదకొండమ్మకు పూజలు

మాడుగుల, మే 14: స్థానిక మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజాము ఆరు గంటల నుంచి అమ్మవారి అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం కమిటీ సభ్యుల అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

పార్టీ శ్రేణులను కలిసిన బండారు

మాడుగుల, మే 14: సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తరువాత టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం మాడుగుల వచ్చి పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలో సమావేశమయ్యారు. ఎన్నికల సరళిపై ఆరా తీశారు. అలాగే సాగరం పంచాయతీ డి సురవరం గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన కొట్లాట విషయమై ఆ గ్రామ మాజీ సర్పంచ్ బుద్దాల రమణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొద్ది రోజులు సమన్వయంగా ఉండాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆదేశించారు.

'వైసీపీపై కసితో ఓటేశారు..'

మాకవరపాలెం, మే 14: పోలింగ్‌కు పోటెత్తిన ఓటర్లు వైసీపీపై కసితో ఓటు వేశారని టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్‌వై పాత్రుడు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు అల్లు రాము నాయుడు అన్నారు. మంగళవారం తామరం ప్రభాకర్ రాజుఇంటి వద్ద కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండుళ్లుగా టీడీపీ కార్యకర్తలు ఓటర్ల జాబితాలను సరిచేయడం ఎంతో మంచి జరిగిందన్నారు. అలాగే ఉదయం ఏడు గంటలకే పోలింగ్ బూత్‌ల దగ్గర ప్రజలు బారులు తీరారన్నారు. జూన్ 4వ తేదీవరకూ ఎన్నికల కోడ్ ఉన్నందున గ్రామాల్లో ఓట్లు వేసిన టీడీపీ సానుభూతిపరులపై వైసీపీ నాయకులు దాడులు చేయవచ్చునని, క్యాడర్‌ను కాపాడుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు రుత్తల శేషుకుమార్, రుత్తల జోగిపాత్రుడు, కేతిరెడ్డి చిరంజీవి, కోసూరు శ్రీనివాసరావు, యర్రా రమణ, లాలం రాము పాల్గొన్నారు.

ఓటర్లలో చైతన్యం.. పెరిగిన పోలింగ్ శాతం

▸ మాడుగుల నియోజకవర్గంలో 86శాతం పోలింగ్ నమోదు

మాడుగుల, మే 14 : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల ఓట్ల పోలింగ్‌లో మాడుగుల నియోజకవర్గంలో 86 శాతం పోలింగ్ నమోదైంది. ఈ నియోజకవర్గంలో మాడుగుల , చీడికాడ, దేవరాపల్లి, కె.కోటపాడుమండలాలతో కలిపి మొత్తంగా 235 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఆయా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సోమవారం పోలింగ్ జరిగింది. మాడుగుల నియోజకవర్గంలో మొత్తం .ఓటర్ల సంఖ్య 188989. ఇందులో పురుషులు 92192 మంది, మహిళలు 96886 మంది, ట్రాన్స్‌జెండర్ ఒకరు ఉన్నారు. కాగా పోలైన ఓట్ల బట్టి చూస్తే పురుషులు 78784, మహిళలు 83796 మొత్తంగా 162580 మంది ఓట్లు పోలయ్యాయి. 86 శాతం పో లింగ్ నమోదైంది. పురుషులు కంటే మహిళల ఓట్ల సంఖ్య ఎక్కువగా ఉంది.

ఓటు హక్కును వినియోగించుకున్న యువత

దేవరాపల్లి, మే 14 సార్వత్రిక ఎన్నికల్లో యువత సుదూర ప్రాంతాల నుంచి ఓటు వేయడానికి గ్రామాలకు చేరుకున్నారు. సాధారణంగా స్థానిక ఎన్నికలకు ఒకే గ్రామంలో పోటీ చేసే వారైనందున ఎక్కడ ఉన్నా వివిధ పార్టీలు పోటా పో టీగా తీసుకు వస్తారు. కానీ ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలను మరిపించే విధంగా ఉంది. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ప్రదేశాల్లో చదువులు, సాఫ్ట్ వేర్ ఉద్యోగాల్లో పని చేసుకున్న వారు సుదీర ప్రాంతాల నుంచి రెండు రోజులు ముందుగా ఈసారి గ్రామాలకు చేరుకున్నారు. ఓటు హక్కు వేయాలన్న ముఖ్యఉద్దేశంతోనే వారు ఉత్సాహం చూపారు. అయితే, ఎక్కడా పార్టీలపై అభి ప్రాయం, వ్యక్తులపై కనీసం చ ర్చించుకోలేదు. గ్రామంలో కూడా పార్టీలకు దూరంగా ఉన్నారు. తమకు తోచిన పార్టీలకు ఓటు వేసి తమ అభి ప్రాయం చెప్పడం విశేషం.

చీడికాడ మండలంలో 81 శాతం

మొదటిస్థానం జెబి.పురం..... ఆఖరిస్థానం చీడికాడ పంచాయతీ

చీడికాడ, మే 14: మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలంలో 23 పంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కోనాం, తంగుడుపల్లి పోలింగ్ కేంద్రాలు మినహాయించి మిగిలిన చోట్ల ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఎల్‌బీ పట్నం పోలింగ్ కేంద్రంలో సోమవారం రాత్రి 9గంటల వరకు పోలింగ్ జరిగింది. మండలంలో 36వేల 720 మంది ఓటర్లకుగాను 32వేల 381మంది ఓటుహక్కు వినియోగించుకోగా, వీరిలో పురుషులు 15వేల 718కాగా, మహిళలు 16వేల 663మంది ఓటుహక్కు వినియోగించుకుని మొత్తం 81శాతం ఓటుహక్కు వినియో గించుకున్నారు. వీరిలో జె.బి.పురం పంచాయతీకి సంబంధించి 1499 మందికిగాను 1398మంది ఓటుహక్కు వినియో గించుకుని 93.25 శాతంతో మొదటిస్థానంలో ఉండగా, చీడికాడ పంచాయతీలో 3857మందికిగాను 3225 మందితో 83శాతంతో ఆఖరిస్థానంలో ఉంది. వీటిలో వరుసగా ఖండివరం 2741కిగాను 2304మంది ఓటుహక్కు వినియోగించుకుని 84 శాతం, వీరభద్రునిపేట 888మందికిగాను 775ఓట్లుపోలై 87 శాతం పోలింగ్ జరిగింది. ఎల్‌వీ పట్నం 1142మందికి గాను 975మందితో 85శాతం, బి.సిం గవరం 676 మందికిగాను 572మందితో 85 శాతం, అప్పలరాజుపురం లో 1690కిగాను 1453ఓట్లలో 86శాతం వచ్చింది. అడవి అగ్రహారం 775మందికిగాను 719మందితో 93శాతం, బైలపూడి 1559 మందికిగాను 1371 మంది వినియోగించుకోగా 88శాతం, దిబ్బపాలెం 1680కిగాను 1562మంది వినియోగించుకుని 93శాతం వచ్చింది. దండిసురవరం 1338మందికిగాను 1195మందితో 89శాతం, కోనాం 2179మందికి 1941మంది ఓట్లతో 89శాతం, శిరిజాం 2126మందికి 1801మంది ఓటు వేయగా 85శాతంకి పోలింగ్ చే రుకుంది.మంచాల 1109మందికిగాను 1025మంది ఓటుహక్కు విని యోగించుకుని 92శాతం వచ్చింది. జైతవరం 1248మందికిగాను 1154మంది వచ్చి 90శాతం, తునివలస 975మందికి 897మంది ఓట్ల వినియోగంతో 98శాతం, తురువోలు 2171మందికి 2519మంది ఓట్లతో 88శాతం వచ్చింది. జి.కొత్తపల్లి 1826మందికిగాను 1653మంది వినియోగించుకుని 90శాతం వచ్చింది. పెద గోగాడ 763మందికిగాను 648మంది ఓటు వేయగా 85శాతం పోలింగ్ వచ్చిం ది. అర్జునగిరి 2036మందికిగాను 1796మంది వినియోగించుకొని 88శాతం వచ్చింది. చెట్టుపల్లి 644మందికిగాను 594మంది ఓట్లతో 92శాతానికి నమోదైంది. చుక్కపల్లి 1856మందికిగాను 1725మంది ఓటుహక్కు వినియోగించుకొని 93శాతం, చీడిపల్లి 1248 మందికిగాను 1105 మంది వినియోగించుకొని 89శాతానికి చేరుకుంది. ఇలా ఉదయం నుంచి రాత్రి వరకూ పోలింగ్ కేంద్రాల వద్ద బారులుతీరి వినియోగించుకున్నారు.



పెద నందిపల్లి ఓటు హక్కును వినియోగించుకున్న యువత



డి.గొటివాడలో ఆలస్యంగా సోమవారరాత్రి సమయంలో కొనసాగిన పోలింగ్

మాడుగుల మండలంలో..

మాడుగుల రూరల్: మండలంలో 56,122 ఓటర్లలో 46,924 ఓటు హక్కు వినియోగించుకున్నారు. 1నుంచి 69 వరకు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.. వాటి వివరాలివి.. కృష్ణంపాలెంలో 1833 ఓట్లకు 1553 మంది ఓటు హ క్కు వినియోగించుకున్నారు. ఎం.కోడూరులో 3053 ఓ ట్లలో 2427 పోలయ్యాయి. తాటిపర్తిలో 485కు 418, కాశీపురం 789కు 706 ఓట్లు, సాగరంలో 881కు770 ఓట్లు పోలయ్యాయి. డి.సురవరంలో 1077కు 989 ఓట్లు, డి.గొటివాడలో 1150కు 989 ఓట్లు, 11 జంపెన లో 914కు 804 ఓట్లు వేశారు. వీరనారాయణంలో 2367 మందిలో 2003, చింతలూరులో 1121మందిలో 1028 ఓట్లు, ఎం.కోటపాడులో 1678 ఓట్లలో 1449 ఓట్లు పోలయ్యాయి. ఎంకే వల్లాపురంలో 853కు 800, మాడుగులలో 9973 ఓటర్లలో7513మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జాలంపల్లిలో 2318 ఓట్లలో 1961 మంది, నరసయ్యపేటలో 1424ఓట్లలో 1314 మంది, జమ్మాదేవిపేటలో 1541 ఓట్లలో 1413 ఓట్లు పోలయ్యాయి. సత్య వరంలో 1588లో 1357 మంది, గాదిరాయిలో 1437 ఓట్లకు 1314 మంది, ఎం. కృష్ణాపురంలో 694 కు 639 మంది, వమ్మలిలో 2484 మందిలో 2174 పోలయ్యాయి. వి.జెపురం660 ఓట్లలో 581, కింతలి 1032 ఓట్లలో 862 మంది, కింతలి వల్లాపురంలో 1855 ఓట్లలో 1575 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అవురువాడ వీరనారాయణంలో1981 ఓట్లకు 1646 మంది,పొంగలిపాక 1106కు 955 మంది, కేజేపురంలో 4955 ఓట్లలో 3740 పోల య్యాయి.వంటర్లపాలెం 855 ఓట్లలో 750 మంది, ముకుందపురంలో 967 ఓట్లలో 888 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరవిల్లి అగ్రహారంలో2270 మందిలో1825 ఓట్లు, పోతనపూడి 808 మందిలో705 ఓట్లువేశారు. పెంటయ్యపాలెం 77 6 ఓట్లలో 688, గొటివాడ అగ్రహారం 1197 ఓట్లలో 1088 పోలయ్యాయి.

మూడు గ్రామాల్లో ఆలస్యంగా పోలింగ్..

మాడుగుల: మాడుగుల మండలంలో సోమవారం రాత్రి పదకొండు గంటల వరకు మూడు గ్రామాల్లో పోలింగ్ జరిగింది. డి.సురవరం (పోలింగ్ కేంద్రం 9) లో 1077 మంది ఓటర్లు. కాగా 989 ఓట్లు పోలయ్యాయి. డి.గొటివాడలో (పో లింగ్ కేంద్రం 10)లో 1150 ఓట్లకుగాను 989 పోలయ్యాయి. అలాగే గొటివాడ అగ్రహారంలో పోలింగ్ కేంద్రం (69)లో 1197 ఓట్లకు గాను 1088 ఓట్లు పోలయ్యాయి. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ప్రారంభం నుంచి పోలింగ్ మందకొడి గా కొనసాగింది. ప్రారంభంలో ఈవీఎంలు మొరాయించడంతో పాటు సా యంత్రం ఆరు గంటల సమయం దాటిన తర్వాత కూడా అప్పటికే క్యూలో ఓటర్లు వేచి ఉండడంతో పూర్తయ్యేసరికి రాత్రి పదకొండు గంటల సమయం దాటింది. అక్కడ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. కాగా మిగిలిన పోలింగ్ కేంద్రాల వద్ద సుమారు 9, 9.30 గంటల ప్రాంతంలో మెజారిటీగా పోలింగ్ ప్రక్రియ పూర్తయింది.

ఆలస్యంగా ఏ కొత్తపల్లిలో పోలింగ్

▸ వీఆర్వోపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

దేవరాపల్లి, మే 14: ఎన్నికల్లో మండలంలో 47,015 మంది ఓటర్లు ఉండగా, 40,488 మంది ఓటు హక్కును వినియోగించుకుని 86.11 శాతం నమోదుచేశారు. 2019లో 80 శాతం పోలింగ్ నమోదైంది. 27 పంచాయతీల్లో 57 కేంద్రాల్లో ప్ర శాంతంగా పోలింగ్ జరగడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఊపిరి పీల్చుకున్నారు. ఏ కొత్తపల్లి పోలింగ్ కేంద్రంలో కరెంటులేదు. అయినా, జనరేటర్ ఆన్ చేయక పోవడంతో రాత్రి 10.30 వరకు పోలింగ్‌ను నిర్వహించాల్సి వచ్చింది. పోలింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిన వీఆర్వో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారంటూ ఆమెపై సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ ఎన్నికల కమిషన్‌తోపాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రైవాడ, బి.కింతాడ, పోలింగ్ కేం ద్రాల్లో రాత్రి పది గంటలు దాటే వరకు పోలింగ్ జరిగింది. తెనుగుపూడిలో స్వల్ప వివాదం జరిగింది. దేవరాపల్లి 127 పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు గంటన్నర పాటు మొరాయించాయి. 129 బూత్‌లో టెంట్లు సరిపడినన్ని వేయక ఓటర్లు అవస్థలు పడ్డారు. ఈవిషయంలో రెవె న్యూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు వచ్చా యి. మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు వారి ఓటింగ్ సరళిపై నాయకులతో చర్చలు జరిపి వారి ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ గ్రామాల్లో పథకాలు చేపట్టినవి విజయావకాశాలు తోడ్పడతాయని వారు అంచనావేస్తున్నారు.



బస్సులు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

కిటకిటలాడిన బస్టాండ్

▸ సుదూర ప్రాంతాల నుంచి ఓటు వేయడానికి వచ్చిన జనం

▸ తిరుగు ప్రయాణానికి అగచాట్లు

నర్సీపట్నం, మే 14: ప్రయాణికులతో ప్రజా రవాణా శాఖ బస్టాండ్ కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి ఓట్లు వేయడానికి వచ్చినవారు, మంగళవారం తిరుగు ప్రయాణం అయ్యారు. దీంతో విశాఖపట్నం, తుని రూట్లలోని బస్సులు రద్దీ కనిపించింది. పోలింగ్ సామగ్రిని తరలించడానికి ఆది, సోమవారాలలో 80 బస్సులు కేటాయించిన సంగతి తెలసిందే. నర్సీపట్నం నియోజకవర్గంకు 40 బస్సులు, మిగిలిన నియోజవర్గాలకు 40 బస్సులు పంపించారు. నర్సీపట్నంలో పోలింగ్ ముగిసిన తర్వాత బస్సులలో ఈవీఎంలు, పోలింగ్ మెటీరియల్‌ని అనకాపల్లి ఓట్లు కౌంటింగ్ కేంద్రానికి తరలించారు. ఈ బస్సులన్నీ డిపోకి చేరుకున్న తర్వాత రూట్లకు పంపించారు. దీంతో వివిధ రూట్లలో బస్సులు రాకపోకలు ఆలస్యం కావడంతో బస్టాండ్‌లో ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ఫలితంగా పడరాని పాట్లు పడ్డారు.

రౌడీషీటర్లపై చర్యలు తీసుకోవాలి: విజయ్

నర్సీపట్నం, మే 14: పోలింగ్ కేంద్రాల వద్ద కొంత మంది రౌడీషీటర్లను పెట్టి పోలింగ్ తగ్గించడానికి ఎమ్మెల్యే ప్రయత్నించారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆరోపించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ ముందు రోజు స్థానిక ఎమ్మెల్యే, పట్టణ సీఐ మాట్లాడుకొని రౌడీషీటర్లను పంపించి పోలింగ్ తగ్గించడానికి ప్లాన్ చేశారని ఆరోపించారు. వెంకునాయుడుపేట పోలింగ్ కేంద్రం సమీపంలోని రామాలయం వద్ద రౌడీషీటర్లు ఓటర్లు దగ్గర నుంచి స్లిప్పులు లాక్కున్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నల్ల జీపు, బుల్లెట్లు మీద రౌడీషీటర్లు తిరుగుతూ కనిపించారని తెలిపారు. దీనికి సంబంధించిన సీసీ ఫుటేజీలు డిలెట్ చేయడానికి సీఐ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి సీఐను సస్పెండ్ చేయాలని, రౌడీషీటర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అల్లూరి పార్కులో ఆకట్టుకున్న మే ఫ్లవర్స్



కృష్ణాదేవిపేట, మే 14: గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట అల్లూరి సీతారామరాజు పార్కులో మే ఫ్లవర్స్ పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. ప్రతి ఏటా మే నెలలో పూసే ఈ ఫ్లవర్స్ ఈ పార్కులో ఉండడంతో పార్కు అందాలను మరింతగా పర్యాటకులకు ఆకర్షించేలా పువ్వులు దర్శమిస్తున్నాయి. ఈ దీంతో పర్యాటకుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది.

పోటెత్తిన ఓటరు

▸ నర్సీపట్నంలో 84,82 శాతం పోలింగ్

▸ నియోజకవర్గం చరిత్రలో ఇదే అత్యధికం

▸ మొత్తం ఓటర్లు 2,12,046.. ఓటేసినవారు 1,79,852

▸ నాతవరం మండలంలో అత్యధికంగా 87.2 శాతం



నర్సీపట్నంలో ఓటు వేయడానికి క్యూలో బారులు తీరిన జనం

నర్సీపట్నం, మే 14: నర్సీపట్నం నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 84.82 శాతం మంది ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గం చరిత్రలో ఇదే అత్యధికమని అధికారులు చెబుతున్నారు. నియోజకవర్గంలోని 262 పోలింగ్ కేంద్రాలలో 2,12,046 ఓటర్లు ఉండగా, 1,79,852 మంది ఓట్లు వేశారు. వీరిలో పురుషులు 87,372, మహిళలు 92,515 మంది, ఇతరులు ముగ్గురు ఉన్నారు. గొలుగొండ మండలం దిబ్బలపాలెంలోని పోలింగ్ కేంద్రం 30లో అత్యధికంగా 95.69 శాతం పోలింగ్ జరిగింది. ఇక్కడ 510 మంది ఓటర్లు ఉండగా 488 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. నర్సీపట్నం మునిసిపాలిటీలో డాన్ బాస్కో స్కూల్‌లోని 143 పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 50 శాతం మంది ఓటు హక్కు వినయోగించుకున్నారు. ఇక్కడ 861 మంది ఓటర్లు ఉంటే కేవలం 430 మంది మాత్రమే ఓట్లు వేశారు. మండలాల వారీగా పోలింగ్ చూసుకుంటే నర్సీపట్నంలో 81.1, గొలుగొండ 86.5, నాతవరం 87.2, మాకవరపాలెం 86.3 శాతం పోలింగ్ నమోదైంది.

సోమవారం ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి కనిపించారు. వీరిలో మహిళలు, యువత, వృద్ధులు అధికంగా ఉన్నారు. చాలా పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించి నత్తనడకన పనిచేసినా విసుగు చెందకుండా గంటల తరబడి క్యూలో ఉండి ఓట్లు వేశారు. ముందుగా వెళ్లి ఓటు వేయాలన్న కసి, ఉత్సాహం ప్రతీ ఒక్కరిలోనూ కనిపించింది. దీంతో పోలింగ్ గంటగంటకు పెరుగుతూ వచ్చింది. ఉదయం 7 నుంచి 9 గంటలు వరకు 6.68 శాతం పోలింగ్ జరిగింది. తర్వాత 11 గంటలకు 21.32, ఒంటి గంటకు 40.60, మధ్యాహ్నం 3 గంటలకు 58.12, సాయంత్రం 5 గంటలకు 64.20 శాతం, పోలింగ్ ముగిసే సమయానికి 84.82 శాతం నమోదైంది.

గొలుగొండలో బూత్‌లవారీ ఇలా..

గొలుగొండ: మండలంలోని 54 పోలింగ్ కేంద్రాల్లో 86 శాతం పోలింగ్ జరిగింది. మండల వ్యాప్తంగా 41353 ఓట్లు ఉండగా, 35712 ఓట్లు పోలయ్యాయి. కృష్ణాదేవిపేట-1 పోలింగ్ కేంద్రంలో 751 ఓట్లకుగాను 643 ఓట్లు పోలయ్యాయి. అలాగే 2వ పోలింగ్ బూత్‌లో 761 ఓట్లకు 645, చీడికాడ నాగాపురం-3లో 677 ఓట్లకు620, నాలుగులో 632 ఓట్లకు 577 ఓట్లు పోలయ్యాయి. కొంగశింగి ఐదో నంబర్ పోలింగ్ బూత్‌లో 722 ఓట్లకు 600, ఆరులో 637 ఓట్లకు 516, ఏఎల్.పురం-7లో 786 ఓట్లకు 641, ఎనిమిదిలో 630 ఓట్లకు 503, తొమ్మిదిలో 1073 ఓట్లకు 811 ఓట్లు, పదిలో 1130 ఓట్లకు 824 ఓట్లు, 11లో 938 ఓట్లకు 650 ఓట్లు పోలయ్యాయి. అలాగే 12వ నంబర్ పోలింగ్ బూత్‌లో 741 ఓటుకు 605, 13లో 793 ఓట్లకు 610, లింగంపేట 14లో 650 ఓట్లకుగాను 513 ఓట్లు పోలయ్యాయి. అలాగే 15వ పోలింగ్ బూత్‌లో 600 ఓట్లకు 517, కొత్తమల్లంపేట-16లో 713 ఓట్లకు 611 ఓట్లు, 17లో కేంద్రంలో 824 ఓట్లకు 707 ఓట్లు, 18లో 1044 ఓట్లకు 896 ఓట్లు, గొలుగొండ-19లో 946 ఓట్లకు 717ఓట్లు, 20లో 911 ఓట్లకు 708 ఓట్లు, పాత మల్లంపేట-21లో 740 ఓట్లకు 626 ఓట్లు పోలయ్యాయి. అలాగే 22వ పోలింగ్ బూత్‌లో 750 ఓట్లకు 638 ఓట్లు, పప్పుశెట్టిపాలెం 23వ పోలింగ్ బూత్‌లో 553 ఓట్లకు 497 ఓట్లు, 24లో 669 ఓట్లకు 627 ఓట్లు, జోగంపేట-25లో 701 ఓట్లకు577 ఓట్లు, 26లో 656 ఓట్లకు 582 ఓట్లు, 27లో 711 ఓట్లకు 613 ఓట్లు, పుత్తడిగైరంపేట-28వ పోలింగ్ బూత్‌లో 928 ఓట్లకు 850 ఓట్లు, ముంగర్లపాలెం-29 బూత్‌లో 475 ఓట్లకు 434 ఓట్లు, దిబ్బలపాలెం బూత్‌లో 510 ఓట్లకు 488 ఓట్లు, పాకలపాడు-31లో 843 ఓట్లకు 766 ఓట్లు, 32లో 740 ఓట్లకు 661 ఓట్లు, 33లో 713 ఓట్లకు 641 ఓట్లు పోలయ్యాయి. ఏటిగైరంపేట-34వ బూత్‌లో 696 ఓట్లకు 620 ఓట్లు, 35లో 658 ఓట్లకు 585 ఓట్లు, రావణాపల్లి-36లో 810 ఓట్లకు 773 ఓట్లు, కొమిర-37లో 575 ఓట్లకు 542 ఓట్లు, చీడిగుమ్మల-38లో 780 ఓట్లకు 709 ఓట్లు, 39లో 724 ఓట్లకు 658 ఓట్లు, 40లో 956 ఓట్లకు 863 ఓట్లు, 41లో 880 ఓట్లకు 802 ఓట్లు, గుండుపాల కొత్తూరు-43 బూత్‌లో 836 ఓట్లకు 784 ఓట్లు, 44లో 951 ఓట్లకు 834 ఓట్లు, 45లో 1026 ఓట్లకు 903 ఓట్లు, సాలికమల్లవరంలో 46లో 602 ఓట్లకు 572 ఓట్లు, అమ్మపేట-47లో 755 ఓట్లకు 671 ఓట్లు, చోద్యం-48లో 732 ఓట్లకు 66 ఓట్లు, 49లో 680 ఓట్లకు 622 ఓట్లు, ముంగర్లపాలెం-50లో 611 ఓట్లకు 574 ఓట్లు, కశిమి-51లో 1137 ఓట్లకు 975 ఓట్లు, కొత్తఎల్లవరం-52లో 762 ఓట్లకు 700 ఓట్లు, 53లో 690 ఓట్లకు 607 ఓట్లు, 54లో 714 ఓట్లకు 567 పోలయ్యాయి.

మాకవరపాలెంలో 84.31 శాతం...

మాకవరపాలెం: మండలంలో 84.31 శాతం పోలింగ్ నమోదైనట్టు తహసీల్దార్ మురళీమోహన్‌రావు తెలిపారు. మండలంలో 46,406 ఓట్లు ఉండగా, వాటిలో 39,126 ఓట్లు పోలయ్యాయన్నారు. పోలింగ్ బూత్‌ల్లోని ఓటర్లు భారీగా వచ్చి ఓట్లు వేశారన్నారు. ఈ నేపథ్యంలో గతంలో కంటే ఈసారి భారీగా పోలింగ్ శాతం పెరిగిందని చెప్పారు.

విజయం ఎవరి పక్షమో?

... 5వ పేజీ తరువాయి

ముఖం చాటేయడం, కొన్ని చోట్ల తక్కువ మందికి పంచి, మిగిలినది నొక్కేయడం వంటి వ్యవహారాలు పార్టీ వర్గాల్లో ప్రధాన చర్చకు వచ్చింది.

ఓటింగ్ సరళిపై ఆరా

ఎలమంచిలి: ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సోమవారం జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ సరళిపై ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. గెలుపోటములపై అనుచరులు, పార్టీ ముఖ్య నేతలతో చర్చిస్తున్నారు. నియోజకవర్గంలో ఏ మండలం నుంచి ఎంత శాతం ఓట్లు పడతాయనే సమాచార సేకరణలో నిమగ్నమయ్యారు. ఎలమంచిలి మునిసిపాలిటీతో పాటు నియోజకవర్గంలో గెలుపును ప్రభావితం చేసే గ్రామాల్లోని పోలింగ్ సరళిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

నేతల ఇళ్ల వద్ద కోలాహలం

... 5వ పేజీ తరువాయి

ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్‌ను ఆయన ఇంటి వద్ద కలిశారు. మండలాల వారీగా ఓటింగ్ సరళి సమీక్షించుకొని గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో మహిళలు, వృద్ధులు భారీగా ఓటు హక్కు వినియోగించుకున్నారని వైసీపీ నాయకులు అంటున్నారు. గతంలో కంటే భారీ మెజారిటీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి తినిపించారు.

స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలు భద్రం

... 5వ పేజీ తరువాయి

మొత్తం 1,828 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగాయి. ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నమోదు చేయగా, ఆయా ఈవీఎంలను ఇక్కడే భద్రపరిచారు. కాగా జూన్ 4వ తేదీన ఈవీఎంలలో ఓటర్లు వేసిన ఓట్లును లెక్కించేందుకు జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేసింది.

79.77 శాతం పోలింగ్

... 5వ పేజీ తరువాయి



ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తీసుకువస్తున్న దృశ్యం

ఈసారి పోలింగ్ పెరగకపోవడంతో ప్రభుత్వ వ్యతిరేకత ఏమేర ఉందనేది అంచనాలకు దొరకడం లేదు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, ఎలమంచిలి, పాయకరావుపేట, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. జిల్లాలో అత్యధికంగా మాడుగుల నియోజకవర్గంలో 86.02 శాతం, అత్యల్పంగా పెందుర్తిలో 67.66 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో చోడవరం, మాడుగుల, ఎలమంచిలి, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరిగింది. అనకాపల్లి, పెందుర్తి నియోజకవర్గాల్లో కాస్త తగ్గింది.

పోలింగ్ కేంద్రాల్లో వలంటీర్లదే హవా



గొలుగొండలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు స్లిప్పులు పంచుతున్న గ్రామవలంటీర్లు

గొలుగొండ, మే 14: మండలంలో సోమవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో వలంటీర్ల హవా కనిపించింది. పోలింగ్‌లో ఓటర్లకు స్లిప్పులు అందించేందుకు గ్రామ వలంటీర్లు ఏకంగా శిబిరాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రం గొలుగొండతో పాటు జోగంపేట, ఏఎల్.పురం, చోద్యం, కొత్తమల్లంపేట, పుత్తడిగైరంపేట, కొత్తఎల్లవరం, చీడిగుమ్మల, పాకలపాడు, ఏటిగైరంపేట గ్రామాల్లో వలంటీర్ల ఓటర్లకు స్లిప్పులు పంచుతూ అత్యుత్సాహం ప్రదర్శించారు. కొన్ని కేంద్రాల్లో పోలింగ్ ఏజెంట్లుగా వ్యహరించారు. దీనిపై మండల ఎన్నికల అధికారితో ప్రతిపక్ష నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, వలంటీర్లను ఏజెంట్లుగా కొనసాగించడం విశేషం.